# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 32 | ఆదివారం 02-02-2025 | పేజిలు : 12 | వెల-6




## జగన్.. ఏమిటిది!!

**ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ఫీజులపై ఆందోళనలా?**

**రీయింబర్స్‌మెంట్ బకాయిలు 800 కోట్లు చెల్లించాక ధర్నాలంటే ఎలా?**

**వైసీపీ నేతల్లో అసంతృప్తి**

**జనంలోకి ఎప్పుడో!**

సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూశాక.. అందుకు కారణాలేంటో నాయకులతో జగన్ చర్చించలేదు. ప్రజల్లోకి కూడా వెళ్లలేదు. అనుకూల మీడియా ముందు.. తానుంటే ఇలా జరిగేది.. అలా జరిగేదని చెబుతూ వస్తున్నారు. సంక్రాంతి తర్వాత జిల్లాల్లో పర్యటిస్తానని.. లోక్‌సభా నియోజకవర్గాల వారీగా మూడు రోజుల చొప్పున బస చేస్తానని గతంలో ఆయన ప్రకటించారు. కానీ తన కుమార్తె కాలేజీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు సతీసమేతంగా లండన్ వెళ్లారు.


-మిగతా2లో


తమ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీరుపై వైసీపీ ముఖ్య నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం, సందర్భం లేకుండా ఆందోళనలు చేపట్టాలని ఆదేశించడాన్ని తప్పుబడుతున్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలంటూ ఈ నెల ఐదో తేదీన 'ఫీజు పోరు' జరపాలని పిలుపివ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వానికి తగినంత సమయం ఇవ్వకుండానే.. రైతు పోరు, విద్యుత్ చార్జీల పోరు నిర్వహించాలని ఆదేశించారని.. ఈ రెండు కార్యక్రమాలకూ రైతుల నుంచి, ప్రజల నుంచి ఏ మాత్రం మద్దతు రాలేదని గుర్తుచేస్తున్నారు. అవి అట్టర్ ఫ్లాప్ అయ్యాయని.. ఇప్పుడు ఫీజు పోరుకూ అదే పరిస్థితి ఎదురవుతుందనిస్పష్టం చేస్తున్నారు.



## రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం !

అన్నమయ్య జిల్లా చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1 : పల్లె వెలుగు

- అన్నదాత సుఖీభవకూ నిధులు
- చెప్పినదాని కంటే ఎక్కువే చేస్తాం
- బనకచర్లతో ప్రతి ఎకరాకూ నీళ్లు
- రతనాల రాయలసీమ చేసి చూపిస్తా
- వాట్సాప్ పాలన ఆలోచన లోకేశ్‌దే: సీఎం
- అన్నమయ్య జిల్లా సంబేపల్లెలో పింఛన్ల పంపిణీ


వివరాలు 2లో


"యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ ఆలోచనల నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించాం. ఇంట్లో ఎందరు పిల్లలుంటే, అందరికీ తల్లికి వందనం త్వరలో అందిస్తాం. కేంద్రం ఇచ్చే నిధులను కలుపుకొని అన్నదాత సుఖీభవ కింద మేనెల నుంచి రూ.20వేలు ఇస్తాం. చెప్పినదాని కంటే ఎక్కువే చేసి చూపిస్తాం. ప్రజల రుణం తీర్చుకుంటాం"




పోలవరం ప్రాజెక్టుకు - రూ. 5,936 కోట్లు

పోలవరం ప్రాజెక్ట్ కు బ్యాలెన్స్ గ్రాంట్ - రూ. 12,157 కోట్లు

విశాఖ స్టీల్ ప్లాంట్ కు - రూ. 3,295 కోట్లు

విశాఖ పోర్ట్ కు - రూ.730 కోట్లు

రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ. 240 కోట్లు

జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కు - రూ. 186 కోట్లు

లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ఆపరేషన్ కు - రూ. 375 కోట్లు

ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి - రూ. 162 కోట్లు

ఏపీ ఇరిగేషన్, లైవ్లీహుడ్ ఇంప్రూవ్ మెంట్ ప్రాజెక్ట్ రెండో దశకు - రూ.242.50 కోట్లు.




## కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు !

## కేంద్ర బడ్జెట్ పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందన

వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం

బడ్జెట్ ను స్వాగతిస్తున్నట్టు పవన్ వెల్లడి

వికసిత భారత్ వైపు నడిపించేలా ఉందని కితాబు


2లో





## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్



**8 మంది మావోయిస్టులు మృతి**

**భారీగా ఆయుధాలు లభ్యం**

**కొనసాగుతున్న కూంబింగ్**


వివరాలు 2లో


## హైదరాబాద్ గచ్చిబౌలిలో కాల్పుల కలకలం




**గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ కు వచ్చిన దొంగ**

**పట్టుకునేందుకు పోలీసుల యత్నం**


**రెండు రౌండ్లు కాల్పులు జరిపిన దొంగ**

**దొంగను మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్ గా గుర్తింపు**

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో నేడు కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఓ దొంగ పోలీసులపై కాల్పులు జరిపాడు. దొంగ గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ కు వచ్చాడన్న సమాచారంతో పోలీసులు అతడిని పట్టుకునేందుకు వచ్చారు. పోలీసులను గమనించిన దొంగ వారిపై రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ వెంకట్రామ్ రెడ్డికి, ఓ బౌన్సర్ కు గాయాలయ్యాయి. కానిస్టేబుల్ తొడలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. ఎట్టకేలకు పోలీసులు దొంగను అదుపులోకి తీసుకున్నారు.


-మిగతా2లో


## నల్లగొండలో నగరోత్సవం




2లో


## కేంద్ర బడ్జెట్ పై సీఎం చంద్రబాబు

వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం

పార్లమెంటులో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం

ఇది ప్రగతిశీల, ప్రజా బడ్జెట్ అని చంద్రబాబు కితాబు

ఈ బడ్జెట్ ను తాను స్వాగతిస్తున్నానని వెల్లడి




కేంద్ర వార్షిక బడ్జెట్ 2025-26పై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ప్రజలకు ఉపయోగకరమైన, ప్రగతిశీల బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ విజన్ ను ప్రతిబింబించేలా ఈ బడ్జెట్ ఉందని అభిప్రాయపడ్డారు.


-మిగతా2లో

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం..!

రాయలసీమను రతనాల సీమగా.మారుస్తామని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మార్చి.. రాష్ట్రంలో.ప్రధాన ఆదాయ వనరుగా అభివృద్ధి చేస్తాం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం సంబేపల్లే మండల కేంద్రమైన సంబేపల్లే గ్రామంలో.. లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్ళి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ మొన్ని పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేధిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఐటి భవనం నిర్మించేందుకు, సాఫ్ట్ వేర్ రంగానికి తాను చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రస్తుతం అమెరికా తలసరి ఆదాయం కన్నా మన తెలుగు యువత రెండు శాతం అధికంగా ఉందంటే.. ఐటి ఉద్యోగాల వల్లనే అన్నారు. ప్రస్తుతం గ్రామీణ యువతకు సైతం అత్యంత సులభతరంగా ఆదాయ వనరుగా మారిన "వర్క్ ఫ్రమ్ హోమ్" ను కాస్తా వర్క్ "ఫ్రమ్ నైబర్ హోమ్" విధానాన్ని అమలులోకి తీసుకోస్తమన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ నగరాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు సంబేపల్లే మండలంలోని స్థానికుల మనోభావాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానిని నాంది పలికిన మన రాస్త్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగానే రాష్రంలో సాఫ్ట్ వేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు అందుతోందని రాష్ట్ర రాజధానిలో మరిన్ని ఐటి కంపెనీలు వచ్చే అవకాశాలను వున్నాయని రానున్న రోజుల్లో ఐటి నైపుణ్య శిక్షణా కార్యక్రమాల ద్వారా రాష్ట్ర యువతకు మరిన్ని ఐటి ఉద్యోగ అవకాశాలు అందుతాయని పలువురు ఐటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ ఐదేళ్లలో రాజధాని అభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదని ఐటి యువత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కూరగాయలు సాగుచేసే రైతులు అధికంగా వున్నారని.. అయితే ప్రతి ఏడాది పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఖచ్చితంగా మద్దతు ధరను ప్రతి పంటకు అందిస్తామన్నారు. ఐటి రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటు పడుతోందని, సాఫ్ట్ వేరే రంగం ద్వారా వర్క్ ఫ్రేమ్ హోమ్ విధానంలో ఎంతో మంది గ్రామీణ యువతకి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు. రాయలసీమలో ఉద్యానపంటలకు పుట్టినిల్లుగా మారిందని, అది మన రాయలసీమ జిల్లాల ప్రధాన ఆదయవనరుగా మార్చుకోవాలన్నారు. మరోవైపు ఐటి నైపుణ్యంతో రాయలసీమ యువత రస్త్రానికి వన్నె తెస్తోందన్నారు. ఐటి, ఉద్యాన, వ్యవసాయ రంగాలను సమ్మిళితం చేసి రాయల సీమా ప్రాంతాన్ని రతనాల సీమాగా మరుస్తామన్నారు.

ఇదేళ్లలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిందన్నారు. తీరి రాష్ట్రాన్ని 6 నెలల్లోనే సస్యశ్యామలం చేసుకోగలిగాం అంటే.. మీరిచ్చిన అవకాశమే అన్నారు. రాయలసీమలో ప్రధానంగా రాయచోటి నియోజకవర్గంలో ఊహించని విజయాన్ని అందించారన్నారు. రాయలసీమలోని అన్ని ప్రాంతాలకు నీటి వనరును కల్పిస్తే.. ఇక్కడ బంగారు పంటలు పండుతాయన్నారు. ఆ దిశగా.. రాష్టంలో పెండింగా ప్రాజెక్టును పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. రాయలసీమకు నీరిచ్చిన నందమూరి తారక రామారావు రాయలసీమను రతనాల సీమాగా మార్చే దిశగా అడుగులేశారని...అదే బాటలో ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ గ్లోబల్ సిటీగా ప్రసిద్ధి గాంచిందంటే అందుకు నాంది పలికినది అప్పటి మన ప్రభుత్వమే అని ప్రపంచమే చెబుతుందన్నారు. ప్రస్తుతం రాస్త్ర రాజధాని అమరావతికి కూడా ప్రపంచ స్థాయి గుర్తింపును తీసుకు వస్తామన్నారు. మన ఇంటిమీదనే సోలార్ పవర్ ను ఉత్పత్తి చేసే దిశగా అడుగులేస్తున్నాం అన్నారు. పేదల సేవలో జిల్లా కలెక్టర్ల మొదలు.. గ్రామ కార్యదర్శుల వరకు క్షేత్ర స్తాయిలో సేవలు అందిస్తున్నారన్నారు. గుడ్ గవర్నెన్స్ లో భాగంగా.. వాట్సాప్ ద్వారా.పౌర సేవలను అందించే సరళమైన సదుపాయాన్ని కల్పించామన్నారు. ఉచిత వంట గ్యాసు, నిరంతర సోలార్ పవర్ సదుపాయాలను అందించడంతో పాటు.. పెన్షన్ల మొత్తాన్ని పెంచి 1వ తేదీనే పంపిణీ వంటి చేస్తున్నామన్నారు. అధికరంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులను ఆచరణలోకి తెచ్చామన్నారు. నా ప్రజల నమ్మకాన్ని నేను ఎప్పుడూ ఒమ్ము చేయనని చెబుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాం.. అందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాం. వాటిని ఆచరించి.. ఫలితాలను అనుభవించాల్సి బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. చెప్పినట్లుగానే.. మన ప్రభుత్వం వచ్చాక విశాఖకు రైల్వే జోన్ తీసుకువచ్చిన ఘనత మనదే అన్నారు. రాష్టంలో ప్రధానంగా సంపద సృష్టించాలి, తలసరి ఆదాయాన్ని పెంపొందించాలి అన్నారు. 2047 నాటికి దేశ ఆదాయంలో 12 శాతం అధికంతో.. 58 శాతం ఆదాయ రేటును పెంచేలా ప్రణాళికలు, చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం 64 లక్షల మందికి పెన్షన్ల మొత్తాన్ని పెంచామంటే పేదవారిపై మన ప్రభుత్వానికి వున్న బాధ్యత, విశ్వాసాన్ని తెలుపుతోందన్నారు. వంటింటి మహిళలకు దేశంలో మొట్టమొదటి సారిగా దీపం పథకం ద్వారా గ్యాసు సిలిండర్ సదుపాయాన్ని, దీపం-2 పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను అందించిన ఘనత మనదే అన్నారు. దాదాపు 28 రకాల పెద ప్రజలకు ఆర్థిక భరోసాను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకుంటున్నామన్నారు. వర్క్ ఫ్రమ్ హోం విధానంతో ఐటి యువత ఇంటివద్దనే వుంటూ తల్లిదండ్రులు, కుటుంబ బాధ్యతలను చేపడుతున్నారన్నారు, గత అయిదేళ్లలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో.. ఈ 6 నెలల్లో అన్నీ ఇబ్బందులను తొలగించే మార్గదర్శకాలను సృష్టించామన్నారు. తెలివితేటలతో పనిచేస్తే.. ఏదయినా



సాధ్యం అని.. అమలాపురం కంటే అనంతపురం ఆధాయాన్ని పెంచగలిగామన్నారు. రాయలసీమలో ప్రతి ఏకరాకు నీరందించి సస్యమమలం చేసేందుకు నా శాయశక్తుల కృషి చేస్తాన్నారు. రాయచోటికి శ్రీనివాసాపురం ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామన్నారు. నీరు ప్రణధారం అని గుర్తించిన రాస్త్ర ప్రభుత్వం రాయలసీమలో నీటిని స్టీరేకరించి రాష్టంలో కోనసీమ కంటే రాయలసీమ అత్యధిక ఆధాయ వనరును సృస్తిస్తామన్నారు. చెత్త నుండి సంపదను.సృష్టించే మార్గాలను కూడా చేపత్రమన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం ఆధాయ వనరుగా మారాలని, అపుడే రాస్త్ర ప్రభుత్వం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందన్నారు. రాష్టనికి భారీ స్తాయిలో పెట్టుబడులు పెట్టేందుకు 20 లక్షల మందికి వుద్యోగాల కల్పనలో భాగంగా కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడలు.. ఉద్యోగాల ఖిల్లాగా వెలుగొందుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆర్టిఫికియల్ ఇంటెలిజెన్స్ లో ప్రావీణ్యంలో వువత సాధించాలని.. అందుకోసం టాటా ఇన్నోవేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఒకప్పుడు మీ వద్దకు పాలన అన్నాం. కానీ ఇపుడు మీ చేతిలో పాలన చూస్తున్నారు. రాష్టంలో వాట్సాఅప్ప ద్వారా %వ%-గవర్నెన్స్ సేవలను ప్రారంభించామన్నారు. ప్రజల్లో ఆలోచనా విధానం మారాలను కోరుతున్నానన్నారు. ఐటి విధానం ఎలాంటి మార్పును తెచ్చిందో గమనించాలన్నారు. ఆర్థిక అసమానతలు తోయగించాలని.. అందుకు 15 శాతం గ్రోత్ రేట్ పెరగలన్నారు. 2047 నాటికి భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలోకి తీసుకువస్తామని తెలుపుతూ .. అందుకు అవసరమైన మేర రాష్ట్ర తలసరి ఆధాయం 58 లక్షలు పెంచాలన్నారు. అందుకు మన సమిష్టి కృషి అవసరం అన్నారు. రాయలసీమలో హార్టికల్చర్, ఆంధ్రాలో ఆక్వా కల్చర్, కోస్తాలో ఆయిల్ ఫామ్ పంటలు ఆర్థిక లాభాలకు బాటలు వేసేలా చర్యలు చేపడుతున్నాం అన్నారు. సంపదను స్తృస్టించే మార్గాలు తెలివి తేటలతోనే వస్తాయని, ఆ తెలివి అనేది మన పిల్లల చదువులోనే వుందన్నారు. అందుకోసం మన పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని.. సంపద మార్గాలను వెతుక్కోవాలన్నారు. రాష్టంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే రాస్త్ర ప్రభుత్వం లక్ష్యం అన్నారు. బవిష్యత్తులో జనాభా రేటును 2 శాతం పెంచేలా ప్రతి కుటుంబం జాగ్రత్త పడాలన్నారు.

## నల్లగొండలో నగరోత్సవం

### చెర్వుగట్టు జాతరలో నేడు మొదటి ఘట్టం

### 5న తెల్లవారు జామున కల్యాణం

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం నల్లగొండలో నిర్వహించే నగరోత్సవంతో ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. ఈ నెల 4న పాంచాహ్నిక దీక్షతో చెర్వుగట్టు ఆలయంలో ఉత్సవ పూజా కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 5న (బుధవారం) తెల్లవారుజామున కల్యాణం, 7న (శుక్రవారం) తెల్లవారుజామున అగ్నిగుండాలు, 8న (శనివారం) తెల్లవారుజామున అశ్వవాహన సేవ, అదేరోజు రాత్రి ఏకాంత సేవలు, మహాపూరా?హుతి, 9న (ఆదివారం) గ్రామోత్సవం చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం గ్రామాల్లో గజవాహన సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. అల్లవరపు సుబ్రహ్మణ్యదీక్షితావధాని పర్యవేక్షణలో నీలకంఠ శివాచార్య, దేవస్థాన ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరస్వామి అర్చక పర్యవేక్షణలో ఉత్సవ విశేష పూజాధికాలను నిర్వహించనున్నారు. కాగా ఉత్సవాల్లో స్వామివారి కల్యాణోత్సవం, అగ్నిగుండాలకు భక్తులు పోటెత్తనున్నారు. అగ్నిగుండాల రోజున శివసత్తులు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు.

**చెర్వుగట్టులో పట్టు వస్త్రాలు సమర్పించేదెవరు!** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాలు సమర్పించే విషయంలో జిల్లా అధికార యంత్రాంగం సందిగ్ధంలో పడింది. ఈ నెల 2 నుంచి 9వ తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీ తెల్లవారుజామున పార్వతీ జడలరామలింగేశ్వరుల కల్యాణం జరగనుంది. అయితే ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను జిల్లాకు చెందిన మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు ప్రభుత్వ ప్రతినిధులుగా హాజరై సమర్పించడం ఆనవాయితీ. కానీ ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించే విషయంలో సందిగ్ధత నెలకొంది. అయితే కోడ్ అమలుకు ముందే ఉత్సవ ప్రక్రియ ప్రారంభమైనందున ఆనవాయితీని గౌరవిస్తూ ప్రభుత్వ పెద్దల చేత పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిం చేందుకు అనుమతి కోరుతూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాతపూర్వకంగా కోరను న్నట్లు సమాచారం. ఈసీ అనుమతిస్తే ఆనవాయితీ కొనసా గనుంది. లేకుంటే నల్లగొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి దంపతులు పట్టువస్త్రాలు సమర్పిస్తారని అధికారులు చెబుతున్నారు. అయితే స్వామివారికి ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు పట్టువస్త్రాలు సమర్పించాలనుకుంటే స్వయంగా వస్త్రాలను తీసుకువచ్చి ప్రొటోకాల్‌తో నిమిత్తం లేకుండా సమర్పించాల్సి ఉంటుంది.

## ఉచితాల ఊబిలో 'రుణ ఘాతం'!

'తాకట్టులో భారతదేశం' చిన్న పుస్తకాన్ని యాభై ఏళ్ల క్రితం తర్ఫుల నాగిరెడ్డి నాలుగున్నర దశాబ్దాల క్రితం రాశారు. సిద్ధాంతాల ప్రాతిపదికన ఆయన చెప్పిన 'ఇండియా మార్ట్‌గేజ్డ్' పేరిట ఇంగ్లీషులో ఈ పుస్తకం రాశారు. తర్ఫుల నాగిరెడ్డి మామూలు వ్యక్తి కాదు! మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి స్వయానా బావమరిది. ధనికుడిగా ఉన్నప్పటికి ఎన్నికైన ఆయన ఈ దేశం పట్ల మక్కువతో తన రాజకీయాలు ప్రకటించుకుని ధనిక వర్గంలో చేరి ప్రపంచంగం మార్చాలనుకున్నారు. ఇప్పుడు ఈ ప్రస్తావనలు ఎందుకంటే;... ఐదు దశాబ్దాల తర్వాత ప్రస్తుతం మన రాజకీయ పార్టీలు ఎన్నికల్లో విజయం కోసం చేస్తున్న హామీలు, ఉచితాల పేరిట ప్రకటిస్తున్న పథకాలను చూస్తుంటే; నిజంగా భారతదేశం తాకట్టులోకి వెళ్ళడానికి ఎంతో కాలం పట్టదన్న భావన ఏర్పడుతోంది. ఢిల్లీ ఎన్నికల సందర్భంగా మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా ఉచితాలను ప్రకటిస్తున్నారు. చెప్పేది పప్పు కూడు పెడతామని ఆర్భాటంగా చెబుతున్నారు. ఏదో ఒక పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రజల సొమ్మును పంచిపెట్టే హక్కు రాజకీయ పార్టీలకు ఎవరిచ్చారు? రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చేందుకు ప్రాంతీయ పార్టీలతోపాటు జాతీయ పార్టీలు కూడా ఉచితాల విషయంలో పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి. ఉచితాలు ఇవ్వకుండా పోటీ చేయడానికి ఒక్క పార్టీ కూడా ముందుకు రావడం లేదు. ఈ విషయం ఎన్నికల కమిషన్ చూస్తున్నా పట్టించుకోవడం లేదు. తప్పించుకుంటోంది. ఎన్నికల కమిషన్ కూడా తానేమీ చేయలేనని, రాజకీయ పార్టీలే స్వీయ నియంత్రణ పాటించాలని చెప్పి తప్పుకుంటోంది. పులి మీద స్వారీ చేస్తున్న రాజకీయ పార్టీలు ఈ ఉచితాలకు ఎక్కడో ఒకచోట చెక్ పెట్టాలని బలంగా కోరుకుంటున్నప్పటికీ ఆ పని మాత్రం తాము చేయలేమని చెబుతున్నారు.

**సాధించిందేమిటి?**

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ దేశంలో పేదరికం పెరిగిందెందుకు? ఆర్థిక వృద్ధి ఎక్కడ జరిగిందని భావించాలి? గత పదేళ్లలో ఆర్థిక వృద్ధి బాగా పెరిగిందని రాజకీయ పార్టీలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. నిజంగా ఆర్థిక వృద్ధి జరిగితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి కదా? అలాంటప్పుడు ఉచితాల అవసరం ఏమిటి? గత పదేళ్లుగా సమాధానం దొరకదు. ఢిల్లీలో ఆప్ పదేళ్లుగా అధికారంలో ఉంది. అయినా ఈ ఎన్నికల్లో మరిన్ని ఉచితాలు ప్రకటించారు; గత పదేళ్లలో పేదరికం పెరిగిందని అంగీకరిస్తారా? ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల ప్రజలు దేశ రాజధాని ఢిల్లీకి వలస వస్తున్నారు. ఢిల్లీలో ఉపాధి లభించని పక్షంలో ఈ వలసలు ఉండవు కదా! అయినా నిరుద్యోగ భృతి ఇవ్వడమేమిటి? మహిళల ఖాతాల్లో ప్రజలు చెల్లించిన డబ్బు దాచుకున్న పంచిపెట్టే అధికారం, హక్కు రాజకీయ పార్టీలకు ఉంటుందా? గత పదేళ్లుగా సమాధానం దొరకదు. ఢిల్లీ వార్షిక బడ్జెట్ 75వేల కోట్ల రూపాయల మేరకు ఉంటుంది. ప్రస్తుత ఎన్నికల్లో ఒక్క రాజకీయ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే; 40వేల కోట్ల రూపాయలకు పైగా అవసరం. ఇదెలా సాధ్యం? అప్పులు చేయాల్సి ఉంటుంది. మన రాజ్యాంగ నిర్మాతలు ఈ విపరీత పోకడలను ఊహించి కాబోలు రాష్ట్రాలు అప్పులు చేయడానికి కూడా పరిమితులు పెట్టారు. అంతకొంత దశాబ్దాలకు కొంతకొంత ఉల్లంఘనలు చేస్తూనే ఈ పరిమితులకు రాష్ట్రాలు తూట్లు పొడుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాల్లో అనుకూల ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఈ పరిమితులను పట్టించుకోకుండా అప్పులు చేసుకోనిస్తోంది. రాష్ట్రాలు మాత్రమే కాదు%--% కేంద్ర ప్రభుత్వం కూడా విచ్చలవిడిగా అప్పులు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేసిన అప్పు ప్రస్తుతం కోటి 81 లక్షల 74వేల 284 కోట్లకు చేరింది. అంటే; దాదాపు రెండు కోట్ల కోట్ల రూపాయలకు అప్పు పెరుగుతోంది. రాష్ట్రాలు చేసిన అప్పులు కూడా కలుపుకొంటే; ఈ మొత్తం రెట్టింపు అవుతుంది. రాష్ట్రాలు అప్పుల్లో బలహీనపడితే కేంద్రం కూడా బలహీనమవుతుంది. ఇటు రాష్ట్రాలు, అటు కేంద్రం అప్పులు చేసుకుంటూ పోతే ఆ అప్పు ఎవరు తీర్చాలి? ఏదో ఒకరోజు దేశం దివాలా తీసిన ఉదాహరణ ఉందా? మన పొరుగున ఉన్న శ్రీలంకలో ఏం జరిగిందో చూశాం. ఒకప్పుడు సంపన్న దేశంగా వెలుగొందిన శ్రీలంకలో ఉచితాల భారం పెరిగి ఇప్పుడు అక్కడి ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. పక్షం రోజుల కోసం పడుపు వృత్తి చేయడానికి కూడా వెనుకాడని దుస్థితి పరిస్థితులున్నాయి. ఇప్పుడు మన దేశంలో ఎన్నికల సందర్భంగా ఇస్తున్న హామీలు అమలు చేసుకుంటూ పోతే ఈ అప్పులు రెట్టింపు కావడానికి ఎంతో సమయం పట్టదు.

**గెలిపించేది పథకమేనా?** ప్రతి ఎన్నికల్లో ఒక కొత్త పథకాన్ని రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్నాయి. ఎంత గొప్ప పథకమైనా దాని ప్రభావం ఒక ఎన్నికకు మాత్రమే పరిమితమవుతోంది. ఐదేళ్ల తర్వాత జరిగే ఎన్నికలకు మరో కొత్త పథకం ప్రకటించాల్సిన పరిస్థితి. 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రకటించి అధికారంలోకి వచ్చారు. 1989 ఎన్నికల్లో అధికారంలో కొనసాగడానికి ఈ పథకం ఉపయోగపడలేదు. ఆయన అధికారం కోల్పోయారు. అప్పుడు ఉమ్మడి రాష్ట్ర బడ్జెట్ పదివేల కోట్లు మాత్రమే. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అప్పట్లో విప్లవాత్మక సంక్షేమ పథకంగా పేరొందింది. ఇప్పుడు విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాల బడ్జెట్‌లు కలిపితే ఐదు లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది. నాలుగు దశాబ్దాల తర్వాత ఇప్పుడు రూపాయికే కిలో బియ్యం ఇవ్వడం సాధ్యమవుతోందా? ఇప్పటి దాకా దక్షిణాది రాష్ట్రాలకే పరిమితమైన ఉచితాల జోరు ఇప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు కూడా విస్తరించింది. దాని ప్రభావమే ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ హామీలు! దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఉత్తరాది రాష్ట్రాల ఆదాయం తక్కువ. ఇప్పుడు అక్కడ కూడా అప్పులు చేసి ఉచితాలు ఇచ్చుకుంటూ పోతే దేశం దివాలా తీయడానికి ఎంతో కాలం పట్టకపోవచ్చు. ఉచితాలకు తాము వ్యతిరేకమని ప్రకటించుకున్న ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇప్పుడు కళ్లు మూసుకుంటున్నారు. ఆయన నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ కూడా ఉచితాల విషయంలో పోటీ పడుతోంది. మహారాష్ట్రలో ప్రతి మహిళకూ నెలకు రెండువేల రూపాయలు ఇవ్వాలని ప్రకటించి అధికారంలోకి వచ్చారు.

# జగన్.. ఏమిటిది!!

ఇప్పుడు ఫీజు పోరుకూ అదే పరిస్థితి ఎదురవుతుందని స్పష్టం చేస్తున్నారు. జగన్ జమానాలో చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టిన విద్యాదీవెన బకాయిల్లో రూ.800 కోట్లను కూటమి ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసింది. మరోవైపు.. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంది. ఈ సమయంలో ధర్నాలు చేయడం సముచితంగా ఉండదని వైసీపీ నేతలు అంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు వరుసగా విఫలమవుతుంటే.. అందుకు కారణాలు తెలుసుకోకుండా మొండిగా ఇంకొన్ని చేపట్టాలనడం తగదని చెబుతున్నారు. ఇచ్చిన హామీలను మన హయాంలో ఎలా అమలు చేశారో ప్రజలు చర్చించుకుంటున్నారని ప్రస్తావిస్తున్నారు. 2019 మే నెలాఖరులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్.. 2020 జనవరిదాకా సంక్షేమ హామీలను అమలు చేయలేదు. విద్యాదీవెన పథకాన్ని ఏకంగా ఒక ఏడాది ఎగవేశారు. ఐదేళ్ల పాలనలో నాలుగేళ్లలో మాత్రమే సంక్షేమ పథకాలకు నిధులు మంజూరు చేశారు. చివరి ఏడాది బటన్ నొక్కుతానంటూ షెడ్యూల్‌ను ప్రకటించినా.. ఎన్నికల కోడ్ వచ్చిందంటూ చేతులెత్తేశారు. ఇప్పుడేమో.. తాను ఓడిపోవడం వల్లే జనాలకు సంక్షేమం అందడం లేదని ప్రచారం చేసుకుంటున్నారు. 4వ తేదీన తాడేపల్లి ప్యాలెసలో జరిగే పార్టీ నేతల సమావేశంలో జనంలోకి ఎప్పుడు వెళ్తారో షెడ్యూల్ ప్రకటిస్తారని చెబుతున్నా.. వైసీపీ నేతలకు నమ్మకం కుదరడం లేదు. ఇంకోవైపు.. జగన్ లండన్‌లో ఉండగానే.. ఆయనకు కుడిభుజంలా మెలిగిన విజయసాయిరెడ్డి రాజ్యసభకు, వైసీపీకి రాజీనామా చేశారు. రాజీనామా విషయాన్ని లండన్ పర్యటనలో ఉన్న జగన్‌కు స్వయంగా ఫోన్ చేసి చెప్పానని ప్రకటించారు కూడా. ఈ పరిణామంపై జగన్ ఇప్పటిదాకా అధికారికంగా స్పందించలేదు. కానీ విజయసాయిరెడ్డి రాజీనామాను ఆమోదిస్తున్నట్లు వైసీపీ నాయకత్వం అధికారికంగా ప్రకటించింది.

## కేంద్ర బడ్జెట్ పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందన

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. మహిళా సాధికారత, యువత, రైతులు, మధ్య తరగతి ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపకల్పన చేసినట్టు అర్థమవుతోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొంటున్న వికసిత్ భారత్ దిశగా నడిపించేలా ఈ బడ్జెట్ ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయ అవసరాల కంటే దేశం, దేశ ప్రజలు ముఖ్యమని నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్ ద్వారా చాటి చెప్పారని వివరించారు. ఏపీకి ప్రధాని మోదీ ఇస్తున్న సహకారం కేంద్ర బడ్జెట్‌లోనూ కొనసాగించారని పవన్ కల్యాణ్ కొనియాడారు. పోలవరం సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల, ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు బడ్జెట్ లో రూ.3,295 కోట్లు కేటాయించారని, తద్వారా ప్లాంట్ పరిరక్షణకు మోదీ సర్కారు కట్టుబడి ఉందన్న విషయం స్పష్టమైందని పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రం ఇచ్చిన అవశాలను సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని పేర్కొన్నారు. ఇక, రూ.12 లక్షల ఆదాయం వరకు ఆదాయ పన్ను మినహాయింపు నిర?యాన్ని స్వాగతిస్తున్నట్టు పవన్ తెలిపారు. ఇటువంటి నిర?యాలు మధ్యతరగతి ప్రజల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తాయని వివరించారు.

## కేంద్ర బడ్జెట్ పై సీఎం చంద్రబాబు

మహిళా సంక్షేమం, పేదలు, యువత, రైతులకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని, అంతేకాకుండా వచ్చే ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు చేసినట్టు అర్థమవుతోందని చంద్రబాబు వివరించారు. "దేశ సంక్షేమం దిశగా ఈ బడ్జెట్ ద్వారా కీలక ముందడుగు వేశారు. ఈ బడ్జెట్ మన దేశానికి సుసంపన్నమైన భవిష్యత్‌ను అందించేలా సమగ్రమైన, కచ్చితమైన బ్లూప్రింట్‌గా నిలుస్తుంది. దాంతోపాటే... ఈ బడ్జెట్ ద్వారా మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అనదగ్గ మధ్య తరగతి ప్రజలకు పన్ను ఊరట కల్పించారు. ఈ బడ్జెట్‌ను నేను స్వాగతిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**చింతూరు, పల్లె వెలుగు** ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 8మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. బీజాపూర్ జిల్లా గంగులూర్ పోలీస్ స్టేషన్ పరిధి తోడ్కా అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టులు గుమిగూడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెనువెంటనే వెయ్యిమందికి తగ్గకుండా డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, సెంట్రల్ రిజర్వు ఫోర్స్, కోబ్రా 202 బలగాలు సంయుక్తంగా కూంబింగ్‌కు బయలుదేరాయి. మావోయిస్టులు గుమిగూడి ఉన్న ప్రదేశానికి చేరుకున్న బలగాలు వారికి మూడు వైపులా కేంద్రీకరించి కాల్పులకు దిగారు. దీంతో ఇరుపక్షాల మధ్య కాల్పులు జరిగాయి. శుక్రవారం ఉదయం మొదలైన ఆపరేషన్ శనివారం సాయంత్రానికి కూడా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే బలగాలు 8మంది మావోయిస్టుల మృతదేహాలు కనుగొన్నాయి. వాటితోపాటు అక్కడ పడిఉన్న పేలుడు సామగ్రి, తుపాకీలు స్వాధీనం చేసుకున్నాయి. ఆపరేషన్‌కు వెళ్లిన బలగాల్లో కొందరు మావోయిస్టుల మృతదేహాలను బీజాపూర్‌కు తరలించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పోలీసు ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు.

## హైదరాబాద్ గచ్చిబౌలిలో కాల్పుల కలకలం

కాగా, ఆ దొంగను పోలీసులు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్ గా గుర్తించారు. అతడిపై పలు కేసులు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ కాల్పుల ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు ఆరా తీశారు. కాగా, గాయపడిన పోలీస్ కానిస్టేబుల్ ను, బౌన్సర్ ను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం.

## ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి అమలుకు ఎంసిసి బృందాలు ఏర్పాటు..



**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,1: పల్లె వెలుగు** ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల నేపధ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కోసం ప్రత్యేక అధికార బృందాలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. మున్సిపల్, మండలస్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును ఈ బృందాలు పర్యవేక్షిస్తాయన్నారు. మున్సిపల్ మండల వారీగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కోసం 22 ఎంసిసి బృందాలు, 21 స్పెషల్ వీడియో బృందాలు ఏర్పాటు చేశారు. భీమడోలు, దెందులూరు, ఏలూరు రూరల్, నిడమర్రు, పెదపాడు, పెదవేగి, చింతలపూడి, ఉంగుటూరు, లింగపాలెం, వేలేరుపాడు, పోలవరం, జీలుగుమిల్లి, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం అర్బన్, రూరల్, బుట్టాయిగూడెం, ద్వారకాతిరుమల, కుక్కునూరు, టి. నర్సాపురం, కొయ్యలగూడెం మండలాలకు ఒకోక్క బృందం, ఏలూరు కార్పోరేషన్ 2 ఎంసిసి బృందాలను ఏర్పాటు చేశారు. వీటికి అధనంగా 21 ప్రత్యేక వీడియో బృందాలను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల మార్గదర్శన కోసం ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి ఎంసిసి మరియు ప్రత్యేక వీడియో బృందాలు ఎప్పటికప్పుడు సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారులకు రోజువారీ నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

# పురోహితుని ఆశీర్వాదం విలువ

మంత్రాలయం జనవరి31 పల్లె వెలుగు (ప్రతినిధి) ఒకరోజు ఒక కోర్టులో జడ్జిగారి ముందుకు ఒక కేసు వచ్చింది. ఫిర్యాదుదారుడు ఒకతను ఈవిధంగా ఫిర్యాదు చేశాడు. ఒక పురోహితుడు తను సంపాదించిన ధనానికి ప్రభుత్వానికి సుంకం చెల్లించడం లేదు. కావున తమరు విచారణ జరిపి అతని సంపాదన అక్రమ సంపాదనగా గుర్తించి అతనిని తగిన విధంగా శిక్షించగలరని మనవి. జడ్జిగారు పురోహితునితో మీరు ధనాన్ని అక్రమంగా సంపాదించారా లేక సక్రమంగా సంపాదించారా? అని ప్రశ్నించారు.దానికి పురోహితుడు ఈ విధంగా సమాధానం చెప్పాడు. నేను సంపాదించినదంతయు సక్రమమే. ఇసుమంతయు అక్రమం కాదు.అయితే అంత ధనాన్ని సక్రమంగా ఎలా సంపాదించారో వివరించండి అని జడ్జిగారు అడిగారు అయ్యా ఒక రోజు ధనవంతులైన దంపతులిద్దరు ఆత్మహత్య చేసుకోవడానికి ఒక చెరువు వద్దకు వచ్చారు నేను ఆ సమయంలో సంధ్యావందనం చేస్తున్నాను

ఆసమయంలో వారు చేసుకోబోయే అకృత్యాన్ని చూసి వారించాను ఆత్మ హత్య మహా పాపం అని వివరించి వారిని ఆ ప్రయత్నం నుండి విరమింప చేసి స్వాంతన కలిగించాను.

నామాటపై విశ్వాసంతో వారు వెనుదిరిగి వెళ్లారుకొద్ది రోజుల తరువాత నాపై గౌరవంతో వద్దన్నా వినకుండా కొంత ధనాన్ని ఇచ్చి ఆశీర్వదించండి అని వేడుకున్నారు. అప్పుడు నేను సంతాన సిద్ధిరస్తు అని ఆశీర్వదించాను. కొన్ని సంవత్సరాల తరువాత వారికి కలిగిన సంతానాన్ని వెంటబెట్టుకొని ఆనందంతో నాదగ్గరకు వచ్చి నా కుమారునికి మీఆశీస్సులు అందచేయండి. అని ప్రాధేయపడ్డారు.దానికి నేను 'మీ పిల్లవాడు బాగా చదివి ప్రయోజకుడు అవుతాడు. మీకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకొని వస్తాడు. అని ఆశీర్వదించాను. ఆసమయంలో ఆనందంతో వారు మరికొంత ధనం ఇచ్చి వెళ్ళారు. మరికొన్ని సంవత్సరాల తరువాత ఈ మధ్యనే ఆధనవంతుడు తన కుమారుడు ప్రయోజకుడు అయ్యాడనే విషయం తెలియ జేయడానికి నా ఇంటికి వచ్చి ఆశీర్వాదం అడిగాడు. ఆదంపతులు ఇద్దరిని నేను ఆయురారోగ్య వృద్ధిరస్తు' అని ఆశీర్వదించాను. అప్పుడు అతను తన వద్ద ఉన్న ధనంలో మరికొంత ధనాన్ని ఇచ్చి ఆనందంగా ఇంటికి వెళ్ళాడు.అయ్యా! ఈ విధంగా నేను ధనవంతుణి? అయ్యాను.



నేను సంపాదించిన ధనము సక్రమమైనదో లేక అక్రమమైనదో తమరే తీర్పు ఇవ్వండి అన్నారు. పైవిషయం అంతా సావధానంగా విన్న జడ్జిగారు ఈవిధంగా తీర్పు ఇచ్చారు. ఆరోజున ఆత్మ హత్య చేసుకోవా లనుకున్న ఆదంపతులను ఈ పురోహితుడు వారించకుండా ఉంటే వారికి తర్వాత జీవనం ఉండేది కాదు. కొన్ని రోజులకు వారు తమ తప్పు తెలుసు కొని పశ్చాత్తాపంతో కృతజ్ఞతా పూర్వకంగా కొంత ధనం ఇవ్వడం పూర్తిగా ఆమోద యోగ్యమైనదే.ఆధనం సక్రమమైనదే. అటుపిమ్మట కొన్ని రోజులకు వారు సంతాన వంతులై పుత్రుడు పుట్టాడనే ఆనందంలో మరికొంత ధనం ఇచ్చారు. అదియును సక్రమైనదే మరికొన్ని రోజులకు కొడుకు ప్రయోజకుడు అయ్యాడనే సంతోషంతో మరికొంత ధనం ఇచ్చారు. అది కూడా సక్రమమే మరియు ధనవంతుని శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉంటుందని తెలుసుకొని ఆనందంగా జీవిస్తున్నారు. ఈ విషయంలో ఎక్కడా పురోహితుని సంపాదన అక్రమమని తెలుపలేం అని తీర్పు వెల్లడించారు. ఈసందరరేలోనే జడ్జి గారు ఇలా అడిగారు. అయ్యా ఇంత ధనాన్ని మీకు ఇచ్చి పుణ్యాత్ములైన ఆ ధనవంతులు ఎవరో తెలుసు కోవాలనే ఉత్సాహం తో ఉన్నాను. వారు ఎవరో తెలుపగలరా? ఆపుణ్య దంపతులు మీ తల్లిదండ్రులే అని తెలియ చేశారు పురోహితుల వారు. వెంటనే దుఃఖంతో తను కూర్చున్న స్థానం నుంచి దిగి వచ్చి పురోహితునికి సాష్టాంగ నమస్కారం చేసాడు జడ్జి. బ్రాహ్మణుడి ఆశీర్వాద బలం ఎంతో శక్తివంతమైనది వారిని చిన్నచూపు చూడవద్దు

## ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు ...రాష్ట్రంలో ని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను అందజేశారు.. ఈ సందరరేగా ఎం.పి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు... ఆంధ్రప్రదేశ్ ను స్వరా?ంధ్ర ప్రదేశ్ గా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని.. అధికారంలోకి వచ్చి 7 నెలలలోనే రాష్ట్రానికి 6.33 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చారని ఆయన తెలిపారు...ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు...

# రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడలకు నంద్యాల జిల్లా క్రీడాకారులు



-దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం: డాక్టర్ రవి కృష్ణ

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు :ఫిబ్రవరి రెండవ తేదీన గుంటూరు జిల్లా మంగళగిరి స్పెషల్ పోలీస్ బెటాలియన్ మైదానంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ అథ్లెటిక్ మీట్ దివ్యాంగుల క్రీడా పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొనే క్రీడాకారులను శని వారం నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష? ,ఎం.పి.వి.రమణయ్య నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ప్రకటించారు.జనవరి 25 వ తేదీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో జరిగిన నంద్యాల జిల్లా స్థాయి దివ్యాంగ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారి నుండి వీరిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. శారీరక దివ్యాంగులలో హనీఫ్ ఖాన్, భరత్ ,దుర్గారావు, అంధుల విభాగం లో శ్రీకాంత్, సోమేశ్వర్ రెడ్డి,విశ్వనాథ్, మహేష్ లు 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందాలలో,లాంగ్ జంప్,షాట్ పుట్, జావలిన్ విభాగాలలో పాల్గొంటారని తెలిపారు. వీరికి ఎంట్రీ ఫీజు, క్రీడా దుస్తులు,రవాణా సౌకర్యం జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఎంపికైన దివ్యాంగ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి విజేతలుగా నిలవాలని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని డాక్టర్ రవి కృష?, రమణయ్య, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కోశాధికారి ఆలా మధు,కార్యవర్గ సభ్యులు వీర భర తుడు,కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లాలోని 2,39,332 పింఛనుదార్లకు

## రూ.102.89 కోట్ల రూపాయల పంపిణీ

### లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, పల్లె వెలుగు ......ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఫిబ్రవరి మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 332 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.102.89 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం దేవనకొండ మండలం కరివేముల గ్రామ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కిడ్నీ వ్యాధిగ్రస్తులైన గ్టం కిరణ్, గిరిధర్, వైకల్యం పెన్షన్ రాజగోపాల్, వృద్ధాప్య పెన్షన్ రంగన్న, వితంతువు పెన్షన్ జయమ్మ ల ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ పెన్షన్ మొత్తాన్ని అందజేశారు... ఈ సందరరేగా కలెక్టర్ కిడ్నీ వ్యాధి గ్రస్తులైన గ్టం కిరణ్, గిరిధర్ లకు పెన్షన్ అందచేస్తూ వారి బాగోగులు తెలుసుకున్నారు.. ట్రీట్మెంట్ ఎక్కడ చేయించుకుంటున్నారు? వారంలో ఎన్ని సార్లు చేయించుకుంటున్నారు? ఆరోగ్యశ్రీ కింద చేయించుకుంటున్నారా? అని కిరణ్, గిరిధర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. గౌరీ గోపాల్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకుంటున్నామని, వారంలో మూడు లేదా నాలుగు సార్లు ట్రీట్మెంట్ చేయించుకునేందుకు వెళ్తామని, ఆరోగ్యశ్రీ కింద డయాలసిస్ చేస్తున్నారని కలెక్టర్ కు కిడ్నీ వ్యాధి గ్రస్తులైన గ్టం కిరణ్, గిరిధర్ లు వివరించారు..అలాగే వైకల్యం పెన్షన్ రాజగోపాల్, వితంతువు పెన్షన్ జయమ్మ లకు పెన్షన్ అందచేస్తూ పెన్షన్ ప్రతినెల ఒకటో తారీకుకి సమయానికి పెన్షన్ అందిస్తున్నారా?అని కలెక్టర్ ఆరా తీశారు.అనంతరం కరివేముల గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు తో మాట్లాడుతూ వ్యవసాయం గురించి ఆరా తీశారు..ఇక్కడ ప్రధానంగా ఏ పంటలు పండిస్తారు, సమస్యలు ఏమి ఉన్నాయని కలెక్టర్ సర్పంచ్ ని అడిగి తెలుసుకున్నారు... సచివాలయ భవన నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని, గ్రామానికి లక్ష లీటర్ల సామర్థ్యం తో కూడిన ఓవర్ హెడ్ ట్యాంక్ కావాలని, గ్రామంలో కొత్త కాలనీలు ఉన్నాయని, వాటికి సిసి రోడ్లు కావాలని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, డిఆర్డిఎ పిడి శివ నాగలీల తదితరులు పాల్గొన్నారు..



# పెన్షన్ మొదలు పెట్టింది నందమురి తారక రామారావు



**వృద్ధులకు 4000 పెన్షన్ పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుది**

**మాట తప్పిన జగన్,ప్రజలను మోసం చేసిన వైసిపి**

**మంత్రి సవితకు అడుగడున పూల వర్షంతో స్వాగతం పలికిన మహిళలు**

అనంతపురం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 పల్లె వెలుగు శ్రీ సత్యసాయిజిల్లా పెనుకొండ మండలం వెంకటాపురం తాండా లో పెన్షన్ పంపిణి చేసిన మంత్రి సవిత ,ఈ సందరరేగ మంత్రి సవితకు అడుగడుగున పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు.మహిళలు,వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పంపిణి చేసిన మంత్రి పలువురిని మాట్లాడారు,వృద్ధులు వికలాంగూలు ఆనందంగ ఉందని, చంద్రబాబు చెప్పిన మాట ప్రకారం అధికారులు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని,గతంలో పెన్షన్ కోసం కార్యాలయల చుట్టు తిరిగి అలిసిపోయేవారమని,చంద్రబాబు వచ్చాక మా పెన్షన్ నేరుగ ఇంటి వద్దకే వస్తోందని,చంద్రబాబు చల్లగా ఉండాలని దీవించారు. ఈ సందరరేగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ పెన్షన్ మొదలుపెట్టిన ఘనత నందమూరి తారక రామారావు ని వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ 2000 చేసిన ఘనత చంద్రబాబు నాయుడు ని తిరిగి అధికారంలోకి రాగానే 3000 ఉన్న పెన్షన్ 4000 చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి సవిత తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మందికి 17వేల కోట్ల రూపాయలు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 63,000 మందికి 114 కోట్ల రూపాయలు అదేవిధంగా తినకుండా నియోజకవర్గ వ్యాప్తంగా 41 వేల మందికి 17 కోట్ల 62 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నామని వెంకటాపురం తండాలో 42 మంది గాను 1లక్ష 78,000 రూపాయలు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు.త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఉచిత ఇసుకను అందజేస్తున్నామని ఇంటర్ కాలేజ్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరు మీద మధ్యాహ్నం భోజనం పెడుతున్నామని, స్కూలు ప్రారంభోత్సవానికి విద్యార్థులకు తల్లికి వందనం, అదేవిధంగా రైతులకు రైతు భరోసా అందచేస్తామని తెలిపిన మంత్రి సవిత గారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలవరం పనులు అమరావతి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ దావోస్ పర్యటన అనంతరం రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్లు డ్రైనేజీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు.





పెనుకొండ పట్టణాన్ని సుందరీ కారణంగా చేయబోతున్నామని ఫోకస్ లైట్లతో పాటు మున్సిపాలిటీలో నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు చేపట్ట బోతున్నామని మంత్రి తెలిపారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి వైసిపి పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పో తున్నామని పార్టీ ఉనికి కోసమే విమర్శలు చేస్తున్నారని వైసిపి పార్టీపై మండిపడ్డ సవిత గారు ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..


# ఘనంగా సూదిరెడ్డి పల్లి గ్రామంలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం



కర్నూలు పల్లె వెలుగు ...తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు డి.విషు?వర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి తన తల్లి సీలమ్మ (పసుపల గ్రామ సర్పంచ్) తో కలిసి ఈరోజు కర్నూలు రూరల్ మండలం సుదిరెడ్డి పల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ సందరరేగా %మీరూా% మాట్లాడుతూ 30 ఏళ్లలో మొట్టమొదటి సారిగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలనుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజులో 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల మొత్తాన్ని అవ్వ తాతలకి వికలాంగులకు వితంతువులకు పంపిణీ చేసి వారికి ఒక పెద్ద కొడుకుగా నిలిచిన ఘనత చంద్ర బాబు నాయుడు గే దక్కుతుందని అన్నారు..అదే విధంగా భర్త చనిపోతే అదే నెలలోనే భార్య కి పింఛను మంజూరు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని అన్నారు..అలాగే గ్రామం లో వివిధ అభివృద్ధి పనులకు పూజ చేసి పనులను ప్రారంభించారు..ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు ,సచివాలయ సిబ్బంది ,గ్రామ ప్రజలు మరియు గ్రామ నాయకులు పాల్గొని పింఛను పంపిణీ చేయడం జరిగింది.



పల్లె వెలుగు
ఆదివారం 02-02-2025





# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 పల్లె వెలుగు** నంద్యాల టౌన్ 1 వ వార్డులో లబ్ధిదారుకు స్వయంగా పింఛన్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అందజేసారు. ఈ సందర్భంగా 1 వ వార్డు కౌన్సిలర్ నాగార్జున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో .. హరిజనవాడ వీధిలోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అందజేసారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు .రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 ఫిబ్రవరి 2025 వ తేదీన నంద్యాల హరిజనవాడలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు , టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# విద్యార్థులకు పదో తరగతి కీలకం







## ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** ...విద్యార్థులకు పదో తరగతి కీలకమని, ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర?త సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా 10 వ తరగతి విద్యార్థులకు సూచించారు.. శనివారం పత్తికొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలల ను ఎమ్మెల్సీ బీటీ నాయుడు,పత్తికొండ ఎంఎల్ఏ కెఈ శ్యామ్ బాబు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ పదవ తరగతి వ%ఎ%విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర?త సాధించాలని కలెక్టర్ తెలిపారు.. సైన్స్, గణితం సబ్జెక్ట్ లలో సిలబస్ ఎంతవరకు పూర్తి చేశారని కలెక్టర్ అక్కడే ఉన్న సైన్స్, గణితం టీచర్లను అడిగి తెలుసుకున్నారు ... వర్చువల్ క్లాస్ లు ఏ విధంగా జరుగుతున్నాయి, సబ్జెక్ట్ అర్థం అవుతుందా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... ఉపాధ్యాయులు చెప్పే సబ్జెక్ట్ లలో ఏమైనా అర్థం అవ్వకపోయినా, లేదంటే క్లాసులు మిస్సయనా క్లాస్ రూమ్ లో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ లలో, యూ ట్యూబ్ లో చూసి సబ్జెక్ట్ ను అర్థం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వంట గదిలో గ్యాస్ వినియోగించడం పట్ల కలెక్టర్ సంత ృప్తి వ్యక్తం చేశారు. బియ్యాన్ని పరిశీలించారు.. వంటగది, టాయిలెట్స్ మెయింటెనెన్స్ ను చూసి కలెక్టర్ సంత ృప్తి వ్యక్తం చేశారు... అదే విధంగా మంజూరైన కస్తూర్బా జూనియర్ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓను ఆదేశించారు. పత్తికొండ ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే 90 శాతం మార్కులు సాధిస్తారో వారికి ఉచితంగా ల్యాప్ టాప్ లు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు...

**ఇంటర్మీడియట్ పరీక్షలకు సంసిద్ధులు కావాలి**

డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో జరగనున్నాయని, పూర్తి స్థాయిలో ప్రిపేర్ కావాలని సూచించారు.. విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వారిని సూర్తిగా తీసుకొని, మీరు కూడా అదే విధంగా జీవితంలో పైకి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. డా.బి.ఆర్.అంబేద్కర్ కళాశాలలో ఎక్కువ ఓపెన్ స్పేస్ ఉందని, ఆ స్థలాన్ని మల్టీపర్పస్ గా వినియోగించుకోవడంతో పాటు బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించారు..అనంతరం కళాశాల వంట గదిని పరిశీలించి, విద్యార్థుల కోసం వండిన వంటకాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ బాబు మాట్లాడుతూ త్వరలోనే ఇంటర్ పరీక్షలు రానున్నాయని ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు. అదే విధంగా క్రీడల పట్ల కూడా యువత ఆసక్తి పెంచుకొని వాలీబాల్, చెస్, కోకో క్రీడలు ఆడడం వల్లా మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉంటారన్నారు... జిల్లా కలెక్టర్ గారి వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ షబానా, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీఎం కళాశాలలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

### -నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా









**నంద్యాల క్రైమ్ . ఫిబ్రవరి 01 .పల్లె వెలుగు** . నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎస్డిపిఓ మంద. జావలి ఆలోన్స్ సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారు మరియు మోటార్ వాహన శాఖ సహకారంతో అర్జీఎమ్ కళాశాలలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మరియు కాలేజీ బస్సు డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ నిబంధనలు, ఉల్లంఘనలు, వాటికి విడించబడే జరిమానాలు గురించి అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదాలను నివారించి, ప్రయాణ భద్రతను మెరుగుపరిచేలా ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ఎంత ముఖ్యమో అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గిపిఎస్ , డాష్ క్యామ్, మరియు సీసీటీవీ కెమెరాలు కాలేజీ బస్సుల్లో అమర్చడం ఎంత అవసరమో వివరించారు. డ్రైవింగ్ లోనూ, ప్రయాణ భద్రతలోనూ వీటి పాత్ర కీలకమని, ప్రమాదాల సమయంలో ముఖ్యమైన ఆధారాలను ఇవి అందించగలవని నిపుణులు వివరించారు. డ్రైవర్లకు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పద్ధతులపై సూచనలు ఇవ్వగా, విద్యార్థులకు రహదారి భద్రత మార్గదర్శకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడం, బాధ్యతాయుతమైన ప్రయాణ సంస్క ృతిని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యంగా పెట్టుకున్నారు. చివరగా, ట్రాఫిక్ నిబంధనలపై సందేహాలను నివ ృత్తి చేసే ప్రశ్నోత్తర సెషన్ నిర్వహించాము.

## ఆంగ్లేయుల పాలనలో

# భారతావని విలవిల లాడింది

**ఫిబ్రవరి01(మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి )**మన దేశాన్ని బ్రిటిష్ వారు పాలించి అంతా నాశనం చేశారు. మన దేశంలో ఉన్న విలువైన వస్తువులు, సహజ వనరులను అక్రమంగా తమ దేశానికి తరలించారు. ఇంతే కాదు, వారు మన దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. ఈక్రమంలోనే కొన్ని ప్రాంతాల్లో మొగల్ చక్రవర్తులు, నిజాం, ముస్లిం రాజుల పాలన నడిచింది. దీంతో మన దేశంలో అనేక ప్రాంతాల పేర్లను వారు మార్చేశారు. ఇక కాలక్రమేణా పలు ప్రాంతాల పేర్లు కూడా మారాయి. అయితే ఒకప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆయా ప్రాంతాలకు ఉన్న పాత పేర్లు, అవి ఎలా వచ్చాయి, తరువాత ఎలా మారాయి అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.1 బెజవాడ.. దీన్నే విజయవాడ అంటారని అందరికీ తెలుసు. అయితే బెజవాడ అనే పేరు ఈ ప్రాంతానికి ఎలా వచ్చిందో తెలుసా..? పూర్వం ఒకప్పుడు క ృష?వేణి (క ృషా? నది) బంగాళాఖాతంలో కలవడం కోసం ఈ ప్రాంతం గుండా ప్రయాణించాల్సి వచ్చింది. ఆ క్రమంలో ఆనదికి పర్వతాలు అడ్డంగా వచ్చాయి. దీంతో ఆమె అర్జునున్ని వేడుకోగా అప్పుడు అర్జునుడు ఆ పర్వతాలకు రంధ్రం (బెజ్జం) చేశాడు. దీంతో ఈ ప్రాంతానికి బెజ్జంవాడ అనే పేరు వచ్చింది. తరువాత అది బెజవాడగా మారి విజయవాడ అయింది 2:భావపురి.. ఈ ప్రాంతంలో భావ నారాయణ స్వామి ఆలయం ఉంది. అందుకే ఆలయం పేరు మీదుగా ఈ ప్రాంతానికి భావపురి అనే పేరు వచ్చింది. ప్రస్తుతం దీన్ని బాపట్ల అని పిలుస్తున్నారు. 3.వాల్తేరు: ఇప్పుడు దీన్ని విశాఖపట్నం అని పిలుస్తున్నారు. 4.గడప పూర్వం ఒకప్పుడు తిరుమల వెళ్లేందుకు ఎవరైనా ఆ ప్రాంతం ద్వారానే వెళ్లేవారట. దీంతో ఈప్రాంతం తిరుమలకు ద్వారంగా ఉండేదట. అందుకే దీన్ని గడప అని పిలిచేవారట. అయితే ఇప్పుడు ఇది కడపగా మారింది. 5.గర్తపురి. ఈ ప్రాంతం ఘాటుగా ఉండే మిరపకాయలకు ఫేమస్. ఏంటీ..ఇంకా గుర్తుపట్టలేదా అదేనండీ గుంటూరును ఒకప్పుడు దీన్ని గర్తపురి అని వ్యవహరించేవారట.

## అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం.





**చాగలమర్రి. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో కీ. శె.గవ్వల తులశమ్మ వర్ధంతి జ్ఞాపకార్థం భర్త గవ్వల పెద్ద తిరుపాలు కుటుంబ సభ్యుల సహకారముతో నగల్లపాడు వ ృద్ధాశ్రమంలో వ ృద్ధులకు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో శనివారం అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమారుడు బాల క ృష? ధర్మపత్ని సావిత్రి , మనవడు శశిధర్ , మనవరాలు గీతు , కుమార్తె గోశెట్టి రామచంద్ర ధర్మపత్ని భాగ్యలక్ష్మి మనవడు చక్రపాణి , మనవరాలు శ్రావణి , వ ృద్ధులు, పాల్గొన్నారు.

# కర్నూలును క్రీడాకేంద్రంగా తీర్చిదిద్దుతాం

**డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని సందర్శించిన ఎంపీ బస్తిపాటి, శాప్ ఛైర్మన్ రవినాయుడు**
**స్టేడియం అభివృద్ధికి శాప్ సహకరించాలి - ఎంపీ బస్తిపాటి,**
**డీఎస్ఏ నిర్వహణ పట్ల శాప్ ఛైర్మన్ అసంతృప్తి**
**డీఎస్డీఓ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన రవినాయుడు**
**పనితీరు మార్చుకోవాలని హెచ్చరిక**
**కర్నూలులో అత్యుత్తమ క్రీడావసతులు -శాప్ ఛైర్మన్ రవినాయుడు**






**కర్నూలు పల్లె వెలుగు ..** వెనుకబడిన కర్నూలు జిల్లాలో మెరుగైన క్రీడావసతులు ఏర్పాటు చేయడంతోపాటు కర్నూలు జిల్లాను క్రీడాకేంద్రంగా తీర్చిదిద్దుతామని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడులు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజుతో కలిసి కర్నూలు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంను శాప్ ఛైర్మన్ రవినాయుడు శనివారం సందర్శించారు. తొలుత డీఎస్ఏ ముఖద్వారం వద్ద ఉన్న హాకీ క్రీడాకారుడు పద్మశ్రీ ధ్యాన్‌చంద్ విగ్రహానికి వారిరువురూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా డీఎస్ఏలోని అవుట్‌డోర్ స్టేడియంతోపాటు జిమ్నాస్టిక్స్ ట్రైనింగ్ ఇండోర్ హాలును సంయుక్తంగా పరిశీలించారు. డీఎస్ఏలో విధుల నిర్వహణ, అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై డీఎస్ఏ అధికారులతో శాప్ ఛైర్మన్ ఆరా తీశారు. అస్తవ్యస్థంగా ఉన్న డీఎస్ఏ నిర్వహణ పట్ల శాప్ ఛైర్మన్ అసంతృప్తి చెందారు. ఇండోర్ స్టేడియంలో టాయిలెట్ల నిర్వహణ అధ్వానంగా ఉందని, పారిశుద్ధ్య నిర్వహణ పడకేసిందని అసహనం వ్యక్తం చేశారు. అలసత్వంగా వ్యవహరిస్తున్న కర్నూలు డీఎస్డీవో బి.భూపతిరావు, డీఎస్ఏ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందరరేగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తొలుత ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడారు. గత ఐదేళ్ల లో క్రీడారంగం నిర్వీర్యమైందన్నారు. క్రీడలను పట్టించుకోకపోవడంతో ఈ ఐదేళ్లలో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వెనుకబడిన కర్నూలు జిల్లాలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ముఖ్యంగా కర్నూలు డీఎస్ఏలోని స్టేడియాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్టేడియం అభివృద్ధికి శాప్ సహకరించాలని, కర్నూలులో క్రీడాభివృద్ధికి ఎంపీగా తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి తీసుకురావాల్సిన క్రీడానిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. సమర్థవంతమైన వ్యక్తికి శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించడం ఏపీ క్రీడాకారులకు వరమని, ఎవరూ పట్టించుకోని కర్నూలు స్టేడియంపై దృష్టి పెట్టడం శాప్ ఛైర్మన్ రవినాయుడికి క్రీడల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

**ఆదర్శవంతంగా కర్నూలు స్టేడియం.. శాప్ ఛైర్మన్ రవినాయుడు** కర్నూలులో అత్యుత్తమ క్రీడావసతులను ఏర్పాటు చేసి కర్నూలు స్టేడియాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని శాప్ ఛైర్మన్ రవినాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ క్రీడాపోటీలు జరిగినా అక్కడ ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి క్రీడాకారులు ఉంటారన్నారు. కానీ క్రీడలకు పేరుగాంచిన కర్నూలులో క్రీడాకారులకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కర్నూలులో క్రీడల అభివృద్ధిపై మంత్రి టీజీ భరత్, ఎంపీ నాగరాజు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, వారిరువురి సహకారంతో ఆదర్శవంతంగా కర్నూలు స్టేడియాన్ని అభివృద్ధి చేస్తామని శాప్ ఛైర్మన్ హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లాలో స్టేడియంల నిర్మాణాలకు జోహాం పురం, వాటర్‌ఫాల్స్ వద్ద రెండు స్థలాలను గుర్తించామని, వాటికి సంబంధించి ప్రతిపాదనలు తయారుచేసి త్వరలోనే ఎంపీ, మంత్రుల సాయంతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ అత్యుత్తమ క్రీడావసతులతో కేవీకేలు, మల్టీపర్పస్ స్టేడియాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.119 కోట్లు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తే ప్రభుత్వానికి ముఖ్యమని, కర్నూలు క్రీడాకారులకు మెరుగ్కైన క్రీడాసదుపాయాలు కల్పించడమే లక్ష్యమన్నారు. కర్నూలు డీఎస్ఏ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలతో డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమానికి ముందు పలువురు క్రీడాకారులు, క్రీడా సంఘాల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు శాప్ ఛైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. అలాగే పలువురు క్రీడాకారుల నుంచి శాప్ ఛైర్మన్ వినతులు స్వీకరించారు.



# కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్ ఐపియస్



**శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం.**
**ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం.**
**ఎక్కడైనా సమస్యలుంటే సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటాం.**

**కర్నూలు పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా ఇంతకుమునుపు కర్నూల్ జిల్లా ఎస్పీగా పనిచేసిన జి. బిందు మాధవ్ ఐపియస్ కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆ స్థానంలో విక్రాంత్ పాటిల్ ఐపియస్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా జల్లా పోలీసు కార్యా లయంలో బాధ్యతలు స్వీక రించారు. మొదటగా ఏఆ ర్సిబ్బందిచే గౌరవ వందనం స్వీక రించారు. బాధ్యతలు స్వీకరించిన శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ కి పూరో హితులు ఆశీస్సులు అందజేశారు. అనంతరం డిపిఓ లోని వ్యాస్ ఆడిటోరియంలో మిడియాతో జిల్లా ఎస్పీ మాట్లా డారు. ఈ రోజు కర్నూలు జిల్లా ఎస్పీగా భాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కి, రాష్ట్ర డిజిపి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడతామన్నారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల జరిగే నేరాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలు చేధించడం, కట్టడితో పాటు , సైబర్ నేరాల నివారణకు అవగాహన చర్యలు తీసుకుంటామన్నారు. డిజిటల్ అరెస్టు, ఆధార్ కార్డు నెంబర్ తో మోసాలు , క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామనే సైబర్ మోసాల పట్ల ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. సైబర్ మోసాల గురించి చిన్న చిన్న విడియో క్లిప్పింగ్స్ ల ద్వారా కళాశాల , పాఠశాలల అధ్యాపకులు, మహిళ పోలీసులు, మీడియా ద్వారా సైబర్ నేరాల నివారణకు , పోక్సో చట్టం గురించి విద్యార్థులకు కల్పిస్తామన్నారు. ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదే శాలతో నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి గ్రామం లో, పట్టణంలో సిఎస్ ఆర్ నిధులతో సిసి కెమెరాల నిఘాను పెంచుతామన్నారు. ఏ చిన్న పాటి సంఘటన జరిగిన కేసులు ఛేదించడంలో, నిందితులను గుర్తించడంలో కీలకంగా పని చేస్తాయన్నారు. నేరాల నివారణ లో జిల్లా పోలీసుశాఖ కు జిల్లా ప్రజలు మరియు మీడియా వారు తమ వంతు సహా కారం అందించాలని కోరుకుంటున్నామన్నారు. అనం తరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. విక్రాంత్ పాటిల్ ఐపియస్ గురించివిక్రాంత్ పాటిల్ గారు 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తమిళనాడు రాష్ట్రం కేడర్ కు ఎంపికైన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ అయ్యారు. 2016 లో తుళ్లూరులో ఎఎస్పీ గా, 2017 లో పార్వతీపురం ఓఎస్టీగా పనిచేసి ఎస్పీగా పదోన్నతి పొందారు. 2018లో చిత్తూరు జిల్లా ఎస్పీగా , ఆ తర్వాత 2019 లో విశాఖపట్నం డీసీపీగా , గుంతకల్లు రైల్వే ఎస్పీగా, విజయవాడ డీసీపీగా, 2021 లో విజయనగరం 5 వ ఎపిఎస్పీ బెటాలియన్, 2023లో పార్వతీపురం మన్యం ఎస్పీగా పనిచేశారు. 2024 లో ఎపిఎస్పీ 3 వ బెటాలియన్ కాకినాడ కమాండెంట్ గా , ఆ తర్వాత కాకినాడ జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం బదిలీపై కర్నూలు జిల్లాకు వచ్చారు. సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష?మోహన్, డిఎస్పీలు , సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ సిబ్బంది నూతన జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మృతి చెందిన తాబేళ్ళు తీర ప్రాంతానికి కొట్టుకు రావడంపై వెంటనే విచారణ చేయాలి..

**పర్యావరణం సమ్మతుల్యత దెబ్బతింటే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి..**
**చనిపోయిన తాబేళ్లకు పోస్టుమార్టం చేసి కారణాలను విశ్లేషించాలి...**
**మత్స్య, అటవీ, పశుసంవర్ధక శాఖల అధికారులతో విచారణ కమిటీ ఏర్పాటు...**
**అక్టోబర్ నుండి ఫిబ్రవరి మాసాల మధ్య సముద్ర తీరంలో గట్టు వలలు ఏర్పాటు నిషేధానికి సూచనలు...**
**సముద్ర తీర ప్రాంతంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వంటి ప్లాస్టిక్ వ్యర్థాలను పార వేయవద్దని విజ్ఞప్తి .**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1పల్లె వెలుగు** పర్యావరణానికి హితము చేకూర్చే సముద్ర జీవులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అటవీ, మత్స్యశాఖల అధికారులతో సమావేశమై చనిపోయిన తాబేళ్ళు చినమైనివారిలంక, పెద్దమైనివారిలంక తీర ప్రాంతానికి కొట్టుకు రావడానికి గల కారణాలపై సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పర్యావరణానికి హితము చేకూర్చే సముద్ర జీవులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 19 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం ఉందన్నారు. బియ్యపు తిప్ప నుండి మోలపర్రు మధ్య సముద్ర తీర ప్రాంతంలో ముఖ్యంగా చినమైనివానిలంక, పెద్దమైనివానిలంక తీర ప్రాంతానికి పదుల సంఖ్యలో చనిపోయిన తాబేళు ్ళ కొట్టుకురావడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. ఈ విషయమై అటవీ, మత్స్య, పశు సంవర్ధక శాఖల అధికారులతో విచారణ బృందాన్ని నియమించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో బృందం పర్యటించి తాబేళ్ళు చనిపోవడానికి కారణాలను విశ్లేషించడం తోపాటు, ఇప్పటికే చనిపోయిన తాబేళ్లకు పోస్టుమార్టం నిర్వహించి నివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. సముద్ర ప్రాంతంలో గట్టు వలలను తాబేళ్ళు గుడ్లు పెట్టే మాసాలు అయినా అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు నిషేధించాలని, ఈ విషయమై స్థానిక మత్స్యకారులకు వివరించాలన్నారు. ఇప్పటికే పెద్దమైనివారిలంక సముద్ర తీర ప్రాంతం కోతకు గురికావడం తెలిసిందేనన్నారు. సముద్ర తీర ప్రాంతానికి విఘాతం కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని, తీర ప్రాంతంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వంటి ప్లాస్టిక్ వ్యర్థాలను పార వేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ కారణంగా సముద్ర జీవులకు పెద్ద ఎత్తున ముప్పు వాటిల్లుతుందని, చాలా జీవులు చనిపోతున్నాయని ఇప్పటికే పలు పరిశోధనలు తేల్చి చెప్పాయని ఈ సందరరేగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్.వి.ఎస్ ప్రసాద్, జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఆశ కిరణ్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎఫ్ డి ఓ లు కె.వివేక్, కె.భారతి, ఎన్.శివరామకృష?, పి.లావణ్య పాల్గొన్నారు. .



## భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు



**నంద్యాల అగ్రికల్చర్ . ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు** క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణములో వచ్చే మాసములలో మాఘ మాసం ఎంతో ముఖ్యమాసం ఈ మాఘమాసంలో

శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు ఎన్నో కార్యక్రమాలు రూపకల్పన చేశారు. అందులో భాగంగా ఈ మాసం 3 వ తారీకు అనగా సోమవారం "వసంత పంచమి" సందరరేగా అనగా సరస్వతీ దేవి పుట్టినరోజు, ఆ రోజు శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ మాతకు అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం ( 108 కలశములతో ) ఉదయం 8 గంటలకు జరుపబడును. తదుపరి చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం ఉండును. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు సామూహిక ఉచిత కుంకుమార్చన మొదలగు కార్యక్రమములు భక్తులచే చేయించ బడును. ఈ మాసం నాలుగవ తారీఖున అనగా మంగళవారం "రథసప్తమి" సందరరేగా లోక కళ్యాణార్థం కొరకు శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు అరుణ హోమం, సుదర్శన హోమం, గణపతి హోమం, నవగ్రహ హోమం మొదలగు కార్య క్రమములు జరుపబడుచున్నవి. ఈ కార్యక్రమంలో ఎవరైనా భక్తులు పాల్గొనదలచినచో ఆఫీసు నందు సంప్రదించవలసినదిగా కోరడమైనది. మాఘ మాసంలో వచ్చే ఏకాదశికి ఒక ప్రత్యేకత ఉంది ఈ మాసం 8 వ తేదీన "భీష్మ ఏకాదశి" సందరరేగా సాయంత్రం ఏడు గంటలకు మధుర వాగ్వసంత డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులచే సామూహిక శ్రీ విష? సహస్రనామ స్తోత్ర పారాయణం జరుపబడును అని భగవత్ సేవా సమాజ్ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేయాలి

**అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుంది**
**పాఠశాలల పునర్వ్యవస్థీకరణ పై విద్యార్థ తల్లిదండ్రులకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలి విద్య శాఖ అధికారులకు ఆదేశాలు**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరికలు, పాఠశాలలు పునర్వ్యవస్థీకరణపై డీఈవో, భీమవరం, వీరవాసరం, గణపవరం మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందరరేగా తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను పునర్వ్యవస్థీకరణ చేయుటకు అనువుగా ఉన్న పాఠశాలలను గుర్తించేందుకు పి పి టి ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. పునర్వ్యవస్థీకరణ పై విద్యార్థుల తల్లిదండ్రులకు, వెనుకబడిన సామాజిక కులాల వారికి అర్థమయ్యే రీతిలో అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. ఒకరిద్దరూ ఉన్న పాఠశాలల కన్నా, ఎక్కువ మంది విద్యార్థులు కలిగిన పాఠశాలలో చదువుకోవడం ద్వారా ఒకరి నుండి ఒకరికి అనేక విషయములు తెలుసుకోవడానికి వీలవుతుందని, తద్వారా వారికి మంచి ఆలోచనలు, తెలివితేటలు కలుగుతాయి అన్నారు. ఈ విషయం ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులలో అవగాహన కల్పించేలా సూచించాలన్నారు. ఎక్కువమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా అధికారులు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించింది మెరుగైన సమాజం నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. ఈ విషయంలో నా పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, భీమవరం, వీరవాసరం, గణపవరం మండలాల ఎంఈఓ లు ఎన్.శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వరరావు, ఎన్.రాజేష్, ఎం. ఎన్ శ్రీమన్నారాయణ, జి.బ్రహ్మయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు



## బాలికల మదరస విద్యార్థులకు అండగా ఉంటా - ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 .పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలోని 04వ వార్డ్ పాన్ పట్టి నందు గల ఆయేషా లిల్ బనాత్ మదరస ప్రాంతాన్ని సందర్శించిన ఎన్ఎండి ఫిరోజ్ గత కొన్నేళ్లుగా ఈ మదరాస ద్వార వందలాదిమంది పేద ముస్లిం బాలికలు ఇస్లామిక్ విద్యతోపాటు ఖురాన్ మరియు ఆధునిక విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సంస్థ ద్వార ఎంతోమంది పేద మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ఇచ్చి వారు జీవితంలో నిలదొక్కుకునేందుకు ఆసరా కల్పించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ దృష్టికి ఈ సంస్థకు వెళ్లే దారి సరిగ్గా లేకపోవడం, దారిలో వ్యర్థాలు మరియు కొన్ని ఇబ్బందులున్నాయని తెలియడంతో ఎన్ఎండి ఫిరోజ్ నేరుగా ఆ ప్రదేశాన్ని పరిశీలించి త్వరీతగతిన పరిష్కరిస్తానని మదరస నిర్వాహకులకు మరియు విద్యార్థులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా బాలికల మదరస విద్యార్థులకు అండగా ఉంటూ వారికున్న ఇబ్బందులను తొలగించి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేందుకు వీలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 04వ వార్డు ఇంచార్జ్ మజీద్ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా ,టిడిపి నాయకులు కార్యకర్తలు, మదరస నిర్వాహకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే బడ్జెట్

**ఏపీకి మొండి చేయి చూపిన ఆంధ్ర కోడలు నిర్మలమ్మ !**
**ఢిల్లీ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ట్యాక్స్ పేయర్లకు ఊరట !**
**కేవలం ఐదు వేల 5000 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుంది**
**నిత్యవసర వస్తువుల ధరల తగ్గింపు గురించి కేటాయింపులు లేవు**
**తలసరి ఆదాయాన్ని పెంచే మార్గాలు చూపించకుండా ప్రజల వినియోగ స్థాయిని పెంచుతామనడం ఎంతవరకు సమంజసం**

డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 01 కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రైవేటు రంగానికి పెట్టుబడులను పెంచి ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే బడ్జెట్ అని, భీమా రంగంలో ఎఫ్ డి ఐ లను 100% అనుమతించడం ద్వారా స్వదేశంలో ఉన్న బీమా సంస్థలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గ సమన్వయ కర్త ఇంచార్జ్ డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి విమర్శించారు. ఢిల్లీ ఎన్నికలు ద ృష్టిలో పెట్టుకుని ట్యాక్స్ పేయర్లకు ఊరటక ల్పించారని, కేవలం ఐదు వేల 5000 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తి అవుతుందని వారు అన్నారు. దేశంలో నిత్యవసర ధరలు పెరిగి పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్న ద్రవ్యోల్బణం రోజురోజుకు పెరుగుతుంటే, తలసరి ఆదాయాన్ని పెంచే మార్గాలు చూపించకుండా ప్రజల వినియోగ స్థాయి పెంచుతామని చెప్పడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి కేవలం ప్రైవేట్ కంపెనీలకు కార్పొరేటర్ వ్యక్తులకు మాత్రమే ఈ బడ్జెట్ ను కేటాయిస్తున్నట్లు తేటతెల్లమవుతుంది.



దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగి యువతలో నైరాస్యం పెరుగుతుందని, మన ఆంధ్రప్రదేశ్ కు ఈ బడ్జెట్ లో సరైన కేటాయింపులు చేయలేదని, రాష్ట్ర విభజన జరిగి క్లిష్ట పరిస్థితులు ఉన్న ఆంధ్రప్రదేశ్ ను పట్టించుకోకుండా కేవలం అంకెల గారడీ బడ్జెట్ గా ఉందని వారు విమర్శించారు.

## చాపిరేవుల గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ .అనంతరం ప్రమాదంలో గాయపడి నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు మరియు చాప్తరేవుల గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## లారీ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన సదస్సు,





### ఆర్టీవో భరత్ చవాన్,

కర్నూలు పల్లె వెలుగు ..కర్నూలు జిల్లా, కర్నూలు శివారు గుత్తి రోడ్ లోని లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ పర్యవేక్షణలో, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దయన్ హాజరయ్యాడు, అనంతరం ఆర్టీవో భరత్ చావన్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహనాదారులకు సూచనలను తెలియజేశారు. లారీ యజమానులకు డ్రైవర్లకు మరియు ఇతర వాహనాదారులకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ, లారీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలు నడపాలన్నారు. భారీ వాహనాదారులు, ఐదు సంవత్సరాల పర్మిట్ రెన్యువల్ చేయించుకొవాలి, త్రైమాస్క పన్ను, గ్రీన్ టాక్స్ మరియు ఫిట్నెస్ సర్టిఫికెట్ ను సకాలంలో చేయించుకోవాలన్నారు. డ్రైవర్లు భార్యా పిల్లల కుటుంబ ఫోటోని వాహనంలో ఉంచుకొని కుటుంబాన్ని గుర్తు చేసుకుంటూ వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు, ముఖ్యంగా డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు, మద్యం సేవించినప్పుడు డ్రైవర్లు వాహనం ఎక్కకూడదని డ్రైవర్లకు ఆర్టీవో తెలియజేశారు. భారీ వాహనాలను డ్రైవర్లు హైవే రోడ్డుపై నిలపరాదని తెలిపారు. భారీ వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే నిలుపుకోవాలని ఆయన అన్నారు. హైవేపై భారీ వాహనాల వెనుక వస్తున్న చిన్న వాహనాదారులు ఆరన్ కొట్టినప్పుడు వారికి సైడ్ ఇవ్వాలని డ్రైవర్లకు తెలిపారు. వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఫోటోలు తీసి ఫిట్నెస్ టైం లో భారీగా ఫైన్లు వేసి కట్టించుకోవడం దారుణం అన్నారు. భారీ వాహనాల యజమానులు మరియు డ్రైవర్లు గ్రీన్ టాక్స్, చలానా, రుసుములు తగ్గించాలని ఆర్టీవోని కోరగా, గ్రీన్ టాక్స్ అనేది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిందని దీంట్లో మేము ఏమి చేసేది లేదని డ్రైవర్లకు సమాధానం ఇచ్చారు, ఎంవిఐ లు రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి, మరియు ట్రాఫిక్ సిఐ లు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అతివేగం రేష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా వాహనదారులు డ్రైవర్లు సెలోఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహంలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. ఆటో రిక్షా డ్రైవర్లు పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించరాదనీ ఆటో డ్రైవర్లకు తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం వాహనదారులు మరియు డ్రైవర్లతో రహదారి భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎన్ గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ చలపతి మరియు హోంగార్డులు లారీ అసోసియేషన్ నాయకులు లారీ యజమానులు మరియు లారీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి గుదిబండగా మార నున్న కేంద్ర బడ్జెట్

### -రాష్ట్రానికి నిధులు తేవడంలో కూటమి ప్రభుత్వం విఫలం



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు :కేంద్రంలోని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదవారికి గుదిబండగా అందని ద్రాక్షల ఉందని రాష్ట్రానికి నిధులు తేవడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు కు దసల వారిగా నిధులు విడుదల చేస్తామని చెప్పడం. విశాఖ ఉక్కు పై తూతూ మంత్రంలా నిధులు విడుదల చేయడం. ప్రత్యేక హోదాపై ఏమాత్రం చర్చించకపోవడం ప్రజలపై వంటగ్యాస్ పెట్రోల్. డీజిల్. పెంచుతూ భారాలు మోపడమేనని కడప ఉక్కు ఫ్యాక్టరీ పై ఏమాత్రం నిధులను కేటాయించకపోవడం. విచారకరమనీ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయింపు విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడంలో విఫలం చెందారని. కేంద్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉన్నవాడికి ఊడిగం చేసే విధంగా ఉందని తెలిపారు.

## నీళ్ల ట్యాంక్ ని పరిశీలించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు నంద్యాల స్థానిక ఒకటో వార్డు నందు అసంపూర్తిగా ఉన్న నీళ్ల ట్యాంకిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పరిశీలించారు .ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో వాటర్ ట్యాంకి నిధులు కేటాయించి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించడం జరిగిందని 80% పూర్తయిన పనులను గత వైసిపి ప్రభుత్వ హయాంలో 20% పనులను పూర్తి చేయకుండా వాటర్ ట్యాంక్ ని నిరుపయోగంగా ఉంచారని మండిపడ్డారు . ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైసీపీ అభివ ృద్ధి పనులను విస్మరించి ప్రచార ఆరాటాన్ని మాత్రమే నిర్వహించిందని తెలిపారు వైసీపీ ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ ఫుల్ పనులు నిల్ అనే చందంగా ఐదేళ్లు గడిపారన్నారు . గత 2024 ఎలక్షన్ టైంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటర్ ట్యాంక్ ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని అందులో భాగంగానే ఈరోజు వాటర్ ట్యాంక్ ని పరిశీలించడం జరిగిందని త్వరలోనే వీటికి నిధులు కేటాయించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , కౌన్సిలర్ నాగార్జున తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు , అభిమానులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నెహ్రూ నగర్ లో శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి...



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు ):నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలం నెహ్రు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, పి పి చిన్న నాగిరెడ్డి, పి పి రాజశేఖర్ రెడ్డి, పి పి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు ముందుగా గ్రామ నాయకులు భాజా భజంత్రీలు తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గోస్పాడు మండలంలోని నెహ్రూ నగర్ లో గ్రామంలో ప్రజలంతా కలిసి శివాలయం ఏర్పాటు చేయడం ఎంతో శుభసూచకమని రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అలాగే రైతులకు మంచి పంటలు గిట్టుబాటు ధర రావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు,సర్పంచ్ శివరామిరెడ్డి, క ృషా?రెడ్డి, పెసల కొండారెడ్డి, వెంకట్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...



## విద్యార్థులారా అందరూ ఫీజుపోరు ఏకంకండి





### -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు :ఈ నెల 5 వ తేదీన జరగబోయే వైఎస్ఆర్సీపీ "ఫీజుపోరు" కార్యక్రమం సందర్భంగా నంద్యాల లోని స్థానిక వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్సీపీ "ఫీజుపోరు" పోస్టర్ ను నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇషా క్ బాషా, మున్సిపల్ చైర్మన్ మబున్నిసా, ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులకు హామీలు ఇచ్చారో వాటిని నెరవేర్చాలని కలెక్టరేట్ లో వినతి పత్రాన్ని వస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తెలియజేశారు.

## జాతీయ రహదారిలో నిర్మిస్తున్న అండర్ పాస్ ఎత్తు పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

పాములపాడు ఫిబ్రవరి 1 పల్లె వెలుగు -పాములపాడు మండలంలోని, పాములపాడు మరియు చెలిమిల్ల గ్రామాల మధ్య జాతీయ రహదారి 340 సి కు నిర్మిస్తున్న అండర్ పాస్ బ్రిడ్జి ఎత్తు పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మించాలని కోరుతూ గత వారం రోజులుగా రైతులు, గ్రామస్థులు నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రాంతాన్ని నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పరిశీలించారు. ఎమ్మెల్యే హైవే రోడ్డు కాంట్రాక్టర్ తో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు పాములపాడు-చెలిమిళ్ళ గ్రామాల మధ్య నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి అండర్ పాస్ బ్రిడ్జి హైటు వెడల్పు పెంచాలని, హైవే రోడ్డు ఇరువైపులా సర్వీస్ రోడ్డులు కూడా వేయాలని కోరుతూ చెలిమిళ్ళ గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి, లింగాల గ్రామ సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి, ఏపీ రైతు సంఘం నాయకులు టీ.వెంకటేశ్వరరావు, ఎస్.బాలయ్య, ఎం.రాజు, డి. రంగస్వామి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, టిడిపి నాయకులు హరినాథ్ రెడ్డి, ఎం.రాజశేఖర్, లక్షల గౌడు, గోవిందు, లోకేష్, ఏంసి. నారాయణ, ఎం.సుధాకర్, చెలిమిళ్ళ మాజీ సర్పంచ్ ఆదినారాయణ, తదితర గ్రామాల ప్రజలు వినతి పత్రం సమర్పించడజరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పాములపాడు కొత్తపల్లి మండలాలను కలిపి ఈ అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్ల కొరకు నేను జిల్లా కలెక్టర్ తో, నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరిస్తానని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది.



# నేటి నుండి (ఫిబ్రవరి 1) సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం





**భీమవరం పట్టణంలో అమలకు కట్టుదిట్టమైన చర్యలు...**

**నేటి నుండి " ప్లాస్టిక్ వద్దు బ్రో " క్యాంపెయిన్ కి శ్రీకారం**

**ప్లాస్టిక్ నిషేధంపై భీమవరం అంబేద్కర్ చౌక్ నందు అవగాహన మానవహారం నిర్వహణ...**

**ప్రజలు ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలి...**

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 పల్లె వెలుగు ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణం నందు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించి, అమలకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భీమవరం పట్టణం అంబేద్కర్ చౌక్ నందు ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటుచేసిన అవగాహన మానవహారంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత భారతీయ విద్యా భవన్, డి.ఎన్.ఆర్ కళాశాల ఎన్సిసి క్యాడెట్లు, ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినిలు, వార్డు సచివాలయాలు, మెప్మా, మున్సిపల్ కార్యాలయాల సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మానవ మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిషేధంపై సందేశాన్ని అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి అందరి చేత ప్లాస్టిక్ నిషేధం పై సందేశాన్ని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి "ప్లాస్టిక్ వద్దు బ్రో" క్యాంపెయిన్ కు శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని, ఇప్పటికే పలుమార్లు ప్రకటనల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులు స్వఛ్ఛందంగా ప్లాస్టిక్ నిషేధం అమలకు సహకరించాలని, ఉల్లంఘనకు పాల్పడే వారికి జరిమానాతో పాటు, నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అమలకు శ్రీకారం చుట్టి వాటర్ బాటిల్స్, ప్లేట్స్, టీ కప్స్ స్టీల్ వస్తువులను వినియోగించడం జరుగుతుందన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, వేడుకల్లో, హొటల్స్ లో స్టీల్ ఐటమ్స్ మాత్రమే వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడి రోడ్లు, కాలువలలో వేయడం వలన జంతువులకు, ప్రజలకు, వాతావరణానికి తీవ్ర హాని చేస్తున్నాయని, క్యాన్సర్ కు కారణం అవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, వాటర్ బాటిల్స్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని గట్టిగా నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక్క నెలను అమలు చేస్తే మార్పు అనేది దానంతట అదే వస్తుందని, మార్పు అనేది మన వద్దనుండే ప్రారంభం అవ్వాలన్నారు. ఈరోజు మానవహారంలో పాల్గొన్న చిన్నారులు వారి ఇంటి వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలియజేయాలన్నారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ చుట్టుపక్కల ఉన్న షాపులలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులను చేశారు. మానవహారంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ టి.త్రినాథరావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, మునిసిపల్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు.

**-బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్.**



బేతంచెర్ల ఫిబ్రవరి, 1 పల్లె వెలుగు బేతంచెర్ల పట్టణ పరిధిలోని వివిధ వార్డులలో తాగునీటి సమస్య అప్పుడే మొదలయింది. ఈ సమస్య రాబోయే వేసవిలో పెరిగే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం పై,వాటర్ స్టోరేజ్ ట్యాంకులను బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ పరిశీలన మొదలు పెట్టారు. ఇందులో భాగంగా శనివారం డోన్ రోడ్, షాషా వలి ధర్గా దగ్గర గల వాటర్ స్టోరేజ్ ట్యాంకును, బోర్ల ద్వారా వచ్చే వాటర్ పైపు లైన్లను వాటర్ వర్క్స్ సిబ్బంది తో కలిసి వెళ్లి ఆ ట్యాంకును పరిశీలించడం జరిగింది.



### మొదటి రోజే సుమారు 92% పెన్షన్ల పంపిణీ పూర్తి



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 1 పల్లె వెలుగు : రుద్రవరం మండలంలో శనివారం ఉదయం నుండే ఫిబ్రవరి నెలకు సంభందించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రారంభించారు. మండలంలో మొత్తం 16 సచివాలయాల పరిధిలో 6212 పెన్షన్లు ఉండగా మొదటి రోజు సాయంత్రం 5 గంటలలోపే 5737 అనగా 92.35 % పెన్షన్లు పంపిణీ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు.

## వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేయడంలో వెనుకడుగు వేయదు

**ఎస్ వి మోహన్ రెడ్డి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు**



కర్నూలు పల్లె వెలుగు .. శనివారం కర్నూల్ నగరంలోని కృషా?నగర్ నందుగల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు వైఎస్ఆర్సిపి జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల చేత పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంనకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డి మరియు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ కే రాంభూపాల్ రెడ్డి ఎస్ వి మోహన్ రెడ్డి మాజీ కేడీడీసీ బ్యాంక్ ఛైర్పర్సన్ ఎస్ వి విజయ మనోహరి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఏకమై కుట్రతో ఓడించారని విమర్శించారు ఇదే సందర్భంలో రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడం, జీతాలు పెంచుతామని చెప్పినా వాలంటీర్లకు ఇంతవరకు తీసుకోకపోవడం వైఎస్ఆర్సిపి ప్రజాపక్షం ప్రజా పార్టీ అని ప్రజా సమస్యలను ప్రజా సమస్యలపై పోరాటం చేయడంలో వెనుకడుగు వేయదని జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి రాంభూపాల్ రెడ్డి అన్నారు కార్యక్రమం లో కొత్తగా నియామకం పొందిన వారి చేత పదవీ ప్రమాణం చేయించారు. కార్యక్రమం లో ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్ష పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కోట్ల హర్ష వర్ధన్ రెడ్డి ,మేయర్ బి వై రామయ్య , శ్రీ సాయి ప్రసాద్ రెడ్డి , సతీష్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## గతంలో పవన్ ఏమన్నాడో ఓసారి గుర్తుచేసుకుందాం: రోజా

నేడు కేంద్ర బడ్జెట్ ప్రకటించిన నేపథ్యంలో, ఏపీ మాజీ మంత్రి, వైసీపీ నేత రోజా స్పందించారు. ఆమె డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు సంధించారు. గతంలో వైసీపీ ఎంపీలను ఉద్దేశించి పవన్ కల్యాణ్ ఏమన్నాడో ఓసారి గుర్తుచేసుకుందాం అంటూ రోజా ట్వీట్ చేశారు. "రెండు కారం ముద్దలు తినండి... మరో రెండు కారం ముద్దలు ఒంటికి పూసుకుని పౌరుషం తెచ్చుకుని కేంద్రాన్ని నిలదీయండి అని పవన్ అన్నారు. అప్పట్లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పూర్తి మెజారిటీతో ఉంది. అయినప్పటికీ కూడా వైసీపీ ఎంపీలు ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటాలు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, విభజన హామీలు... మొదలైన వాటిపై డిమాండ్ చేస్తూనే వచ్చారు.

## వనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినియోగించండి





**-సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 .పల్లె వెలుగు ):వనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాల్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా అర్బన్ సచివాలయ సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందించేందుకు వనమిత్ర పేరుతో ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందని ఇందుకోసం 9552300009 మొబైల్ నెంబర్ వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని తెలిపారు. తొలి దశలో 161 ప్రభుత్వ సేవలను అందించనుందని భవిష్యత్తులో 500 రకాల సర్వీసులకు పొడిగిస్తోందని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవల వినియోగంపై పూర్తిస్థాయి అవగాహన పొంది అమలు చేయాలన్నారు. ప్రస్తుతం దేవాదాయ, పిజిఆర్ఎస్, ఏపీఎస్ఆర్టీసీ, ఎనర్జీ సర్వీసెస్, మునిసిపల్, రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్ శాఖలకు సంబంధించిన సేవలను ప్రారంభించారని వాట్సాప్ ద్వారానే సర్వీసులను అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో తొమ్మిది రకాల సర్వేలను సచివాలయ సిబ్బంది చేస్తున్న నేపథ్యంలో డేటా బేస్ పక్కాగా ఉంటే పాలన సంస్కరణలకు ఉపయోగపడుతుందని తప్పుడు డేటాను నమోదు చేయడం వల్ల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎంఎస్ఎంఇ యూనిట్ల సర్వేలకు సంబంధించి పట్టణ ప్రాంతాలలో 30 వేల యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తిచేసిన ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్లలో 7,285 యూనిట్లు వినియోగంలో లేనట్లు నివేదించారని మరోసారి సరిచూసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్ల అన్నిటిని కూడా ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ కమర్షియల్ కనెక్షన్ ఉన్న ప్రతి సంస్థను కూడా ఎంఎస్ఎంఇ యూనిట్ గా పరిగణించి సర్వే నిర్వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న హౌస్ హోల్డ్ డేటాను క్యాప్చరింగ్ చేసి జియో కోఆర్డినేట్ చేయాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయిస్ హౌస్ హోల్డ్ డేటాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక పరస్పర వ్యవసాయ సంఘాల లబ్ధిదారుల ఈ కేవైసీ ని కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## సహాయ పౌర సంబంధాల అధికారిగా కె టి ఎం కె ఎన్ సత్యనారాయణ రాజు బాధ్యతలు స్వీకరణ



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1పల్లె వెలుగ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డిపిఆర్ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కె టి ఎం కె ఎన్ సత్యనారాయణ రాజుకు ఏపీఆర్ఓగా (సహాయ పౌర సంబంధాల అధికారి) పదోన్నతి కల్పిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ విజయవాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సమాచార శాఖ కార్యాలయంలో శనివారం ఉదయం సత్యనారాయణ రాజు ఏపీఆర్ఓగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, పబ్లిసిటీ అసిస్టెంట్ సిహెచ్ శ్రీనివాస్ నెహ్రూ, టైపిస్ట్ కె.జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ పి.రవితేజ, రికార్డ్ అసిస్టెంట్ డి.సోమరాజు, ఫోటోగ్రాఫర్ పి వై రత్నాకర్, సిబ్బంది పి.వీరభద్రం, జె.రాజేష్ బాబు, రెడ్డి వైశాలి, అభినందనలు తెలిపారు.

## మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక



పాములపాడు ఫిబ్రవరి 1 పల్లె వెలుగు: పాములపాడు మండలం వీఆర్వోల సంఘం అధ్యక్షునిగా తుమ్మలూరు వీఆర్వో దూదేకుల హుస్సేన్ సాహెబ్ ఏకగ్రీవంగా మండల విఆర్వోలు తెలిపారు శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సుభద్రమ్మ డిప్యూటీ తాసిల్దార్ లో సమక్షంలో ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి



**భారీకెట్లు ఏర్పాటుతో అధికవేగ నివారణ అడ్డుకట్ట -దాత నాగిరెడ్డిని అభినందించిన సీఐ గంగాధర్ రావు,ఎస్.ఐ శ్రీనివాసరావు**

మర్రిపాడు. ఫిబ్రవరి 01 .పల్లె వెలుగు మర్రిపాడు పోలీస్ స్టేషన్ల మర్రిపాడు వాసి ఐరెన్ వ్యాపారి సోమల నాగిరెడ్డి సొంత నిధులతో రోడ్డు భద్రతలో భాగంగా రోడ్డుకి ఇరువైపుల ప్రమాదాల నివారణకు బారికేడ్స్ ను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూర్ సిఐ జి.గంగాధర్,మర్రిపాడు ఎస్ ఐ కాసుల శ్రీనివాసరావు బారికేడ్స్ ను బహుకరించిన సోమల నాగిరెడ్డిని ఘనంగా సన్మానం చేసి మున్ముందు ఇటువంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని అభినందించారు. ఈ సందర్భంగా ఆత్మకురు సీఐ గంగాధర్ మాట్లాడుతూ మర్రిపాడు వాసి ఐరెన్ వ్యాపారి సోమల నాగిరెడ్డి జాతీయ రహదారిపై ప్రమాదల నివారణకు తన సొంత నిధులతో బారికేడ్స్ తయారుచేసి స్టేషన్ కు బహుకరించడం అభినందనీయమని ఇలాంటి మంచి పనులు ఇంకా మరెన్నో చేస్తూ ముందుకు సాగాలని సీఐ గంగాధర్ భారీకెడ్స్ దాత సోమల నాగిరెడ్డికి తెలిపారు.ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ రూపురేకలు మార్చేందుకు అహర్నిశలు శ్రమించి దాతల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల శ్రీనివాసరావు అభినందించారు. అదే విధంగా మరికొందరు దాతలు ముందుకు వచ్చి స్టేషన్ పరిధిలోని పలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సహకరించేవిధంగా కృషి చేయగలరని కోరారు.యాక్సిడెంట్, నేరాల నివారణలో తాము ఎల్లవేళలా కట్టుదిట్టంగా ఉంటామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు, ఐరెన్ వ్యాపారి సోమల నాగిరెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




## కర్నూలులో 97.19% శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

కర్నూలు పల్లె వెలుగు: కర్నూలు నగర వ్యాప్తంగా శనివారం 97.19 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అధికార యంత్రాంగం పంపిణీ చేసింది. అరోరా నగర్లో నగరపాలక కార్యాలయ మేనేజర్ ఎన్.చిన్నరాముడు పంపిణీలో పాల్గొని, లబ్ధిదారులకు నగదు అందించారు. నగరంలో 137 సచివాలయాల పరిధిలో 35,421 మంది లబ్ధిదారులు ఉండగా, శనివారం సాయంత్రం 6.10 గంటలకు 34,423 మంది లబ్ధిదారులకు పింఛన్ల నగదును సచివాలయ సిబ్బంది అందించారు. కాగా శనివారం సాయంత్రానికి 97.19% శాతం పింఛన్ల పంపిణీ పూర్తవ్వగా, కొందరు లబ్ధిదారులు అందుబాటు లేరు.



# యువకులు క్రీడల్లో సత్తా చాటాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు,పల్లె వెలుగు .విద్యార్థులు, యువకులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని, యువత పోటీ కార్యక్రమాల్లో పాల్గొని తమలో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..

శనివారం పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన పత్తికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యాంబాబు, శాప్ ఛైర్మన్ రవి నాయుడు ప్రారంభించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికొండలో సౌత్ ఇండియా టోర్నమెంట్ స్థాయిలో 5 రాష్ట్రాలకి సంబంధించిన 42 టీమ్ లతో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేసిన పత్తికొండ ఎమ్మెల్యే గారిని అభినందిస్తున్నామన్నారు..ఇలాంటి కార్యక్రమాలు క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు.. విద్యార్థులు, యువకులు అందరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు... మన దేశంలో ఐపిఎల్ మొదలు పెట్టిన తర్వాత ఇండియన్ క్రికెట్ సినారియో మారిపోయిందన్నారు.. ఐపిఎల్ లాంటి క్రీడల నిర్వహణ తర్వాత నిజమైన ప్రతిభ బయటకు రావడం జరిగిందన్నారు.. క్రీడల్లో పాల్గొనడం ద్వారా పోటీతత్వం,క్రమశిక్షణ అలవడుతుందని, విద్యార్థులు,యువత ఖచ్చితంగా క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉందని కలెక్టర్ తెలిపారు.. ఎమ్మెల్సీ బిటి నాయుడు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ సౌత్ ఇండియా స్థాయిలో 5 రాష్ట్రాలకి సంబంధించిన 42 టీమ్ లను ఆహ్వానిస్తూ నిర్వహించడమనేది కర్నూలు జిల్లా చరిత్రలో మొదటిసారి అన్నారు... ఇలాంటి కార్యక్రమాన్ని పత్తికొండ ఎంఎల్ఏ ఇంత గొప్ప స్థాయిలో నిర్వహించడం అభినందనీయమన్నారు.. మట్టిలో మాణిక్యాలను తీసినట్లుగా ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రతిభ ఉండే వారిని గుర్తించవచ్చునన్నారు.. ఇలాంటి కార్యక్రమాలను యువకులు వినియోగించుకొని అఖిల భారత స్థాయిలో ఎదగాల్సిన అవసరం ఉందన్నారు..పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ యువత, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ బయటికి తీసేందుకు సౌత్ ఇండియా టోర్నమెంట్ స్థాయిలో 5 రాష్ట్రాలకు సంబంధించిన 42 టీమ్ లతో నీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని క్రీడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా మార్చాలి, క్రీడాకారులను అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించే వారీగా తీర్చిదిద్దాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు దిశానిర్దేశం చేయడం జరిగిందన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అన్ని రంగాల అభివృద్ధితో పాటు క్రీడారంగం అభివృద్ధికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు... పిల్లలు మానసికంగా ఉల్లాసంగా ఉండాలన్న, దృఢంగా ఉండాలన్న క్రీడలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో నారా చంద్రబాబునాయుడు గారు ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసే విధంగా క్రీడాకారులను తయారు చేసే విధంగా 2002-03వ సంవత్సరంలో హైదరాబాద్ లో నేషనల్ గేమ్స్ పెట్టడం జరిగిందన్నారు.. ప్రపంచంలో ఉండే క్రీడాకారులందరినీ హైదరాబాద్ కు రప్పించడం జరిగిందని, గచ్చిబౌలి పరిసరాల ప్రాంతాల్లో ది బెస్ట్ అకాడమీ లు తీసుకొని వచ్చారన్నారు.. అప్పుడు పుల్లల గోపీచంద్ గారు అకాడమీ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం సహాయ సహకారాలు ఇవ్వడం జరిగిందన్నారు. తద్వారా చాలామంది క్రీడాకారులకు ఒలంపిక్స్ లో పతకాలు వచ్చాయి అంటే దానికి మూల కారణం చంద్రబాబు నాయుడు గారు వేసిన ఫౌండేషన్ అన్నారు... రాష్ట్ర విభజన జరిగిన అనంతరం 2014 సంవత్సరంలో నారా చంద్రబాబునాయుడు గారు మరల ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్రీడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గంలో క్రీడా వికాస కేంద్రాలు, మల్టీ పర్పస్ స్టేడియంలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అప్పటిలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు 13 నియోజకవర్గాలకు క్రీడా వికాస కేంద్రాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయంలో పూర్తి అయ్యే దశలో ఉన్న క్రీడా వికాస కేంద్రాలను మధ్యలోనే నిలిపి వేసి క్రీడ రంగాన్ని నాశనం చేశారన్నారు.... వాటిని పూర్తి చేసినట్లయితే ఎంతో మంది పిల్లలు ఇక్కడే శిక్షణ తీసుకొని సర్టిఫికెట్లు, పతకాలు తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు అయ్యేవారన్నారు.. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి అసంపూర్తిగా ఉన్న క్రీడా వికాస కేంద్రాలను పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ ను క్రీడా ఆంధ్రప్రదేశ్ గా మార్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో క్రీడా అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. సిఎం గారు మంచి స్పోర్ట్స్ పాలసీ ప్రకటించడం జరిగిందని అందులో ఒలింపిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు 7 కోట్ల రూపాయలు పారితోషికం, సిల్వర్ మెడల్ సాధించిన వారికి 5 కోట్ల పారితోషికం, బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి 3 కోట్ల రూపాయల పారితోషికం ఇవ్వడంతో పాటు గ్రూప్-1 ఉద్యోగాన్ని ఇచ్చి క్రీడాకారులను గౌరవించడం జరుగుతుందన్నారు. నేషనల్, ఆఫ్రో, ఏషియన్, ఖేలో ఇండియా క్రీడలలో పాల్గొని పతకాలు సాధించిన ఇన్సెంటివ్స్ ప్రకటించడం జరిగిందన్నారు.. స్కూల్స్ గేమ్స్ లో నేషనల్ స్థాయిలో పతకాలు సాధించిన వారికి కూడా 3 లక్షల రూపాయలు ఇన్సెంటివ్స్ ఇచ్చేలా నిర?యం తీసుకోవడం జరిగిందన్నారు. క్రీడల్లో ఉద్యోగ రిజర్వేషన్ ను 2 శాతం నుండి 3 శాతం వరకు పెంచడం జరిగిందన్నారు. అదే విధంగా యూనిఫాం జాబ్స్ కూడా డైరెక్ట్ రిక్రూట్మెంట్ 5 శాతం, కోచ్స్ గా 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ క్రీడా రంగంపై అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి పాఠశాలకు గ్రౌండ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి జిల్లాకు ఒక డ్రెస్ కోడ్ ను కేటాయించడం జరిగిందన్నారు. గతంలో క్రీడల నిర్వహణ కోసం ప్రజాప్రతినిధులు నుండి నిధులు కోరే అవకాశం ఉండేదని కానీ ఇప్పుడు మొట్టమొదటిసారి ముందుగానే 50 శాతం నగదును టిఎ, డిఎ రూపంలో ఇచ్చిన ఏకైక విద్య శాఖ మంత్రి అన్నారు... పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువ శాతం ఆడే క్రీడలకు సంబంధించి మెటీరియల్ ను ఆన్లైన్ లో హెడ్ మాస్టర్స్, పిటి లకు లాగిన్స్ ఇచ్చి సుమారు 18 కోట్ల రూపాయలకు టెండర్ కాల్ ఫార్ చేసిన ఏకైక విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు అన్నారు. ఉపాధి హామీ క్రింద స్కూల్ గ్రౌండ్స్ ను మరమ్మత్తులు చేసేలా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కూడా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా పాఠశాల గ్రౌండ్స్ ను పరిశీలించి వాటిని అభివృద్ధి చేయడంతో పాటు గ్రామంలో ఎవరైనా క్రీడాకారులు క్రీడల పట్ల ఆసక్తిగా ఉంటే వారిని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.తొలుత పత్తికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంలో టాస్ వేసి క్రీడలను జిల్లా కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బ్యాటింగ్ చేయగా, పత్తికొండ శాసనసభ్యులు బౌలింగ్ చేశారు...కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, నాయకులు తిక్కారెడ్డి, తుగ్గలి నాగేంద్ర, సాంబశివా రెడ్డి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు...





## పౌర హక్కులపై అవగాహన అవసరం శేషం సుదర్శన్




నెల్లూరు . ఫిబ్రవరి 01 .పల్లె వెలుగు సమాజంలో అందరూ సమానమేనని అనంతసాగరం మండలం స్థానిక తహసిల్దార్ సుభాషిని అధ్యక్షతలో జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అనంతసాగర గ్రామం గిరిజన కాలనీ నందు ఏర్పాటుచేసిన పౌరహక్కుల దినోత్సవం గ్రామ సభకు ముఖ్య అతిథులుగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం.సుదర్శన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శేషం సుదర్శన్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు అంటరానితనం అస్పృశ్యత వంటి వాటిని పూర్తిగా నివారించాలని ఆ యొక్క ముఖ్య ఉద్దేశ్యమే ఈ యొక్క పౌర హక్కుల చట్టంలోనే గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మీ యొక్క కాలనీలో ఏదైతే సమస్యలు ఉంటాయో ఆ సమస్యలను ఈ వేదిక ద్వారా పంచుకొని తద్వారా నెలలోపు పూర్తి న్యాయం ఆ యొక్క సంబంధిత అధికారులు పరిష్కరించాలని అనంతరం ఆ యొక్క రిపోర్ట్స్ ను మినిట్స్ డివిజనల్ ఆర్డీవో గారికి జిల్లా కలెక్టర్ వారికి నివేదికలు పంపాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, వీఆర్వో రాజేశ్వరి, పంచాయితీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్,సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నేడు వసంత పంచమి.

మంత్రాలయం ఫిబ్రవరి02 (మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి) మాఘమాసం వచ్చిన ఐదవరోజు మనం జరుపుకొనే మరో శుభదినం ఈవసంత బ్రహ్మావైవర్త పంచమి. దీనిని శ్రీపంచమి అని, వసంతపంచమి అని, సరస్వతి పంచమి అని కూడా అంటారు. పంచమిరోజే చదువుల తల్లి సరస్వతీదేవి పుట్టినట్లు బ్రహ్మ వైవర్త పురాణం చెబుతోంది. ప్రకృతిలోని చెట్ల ఆకులని పసుపుగా మారే అమ్మరాకకోసం నేలంతా పసుపుతో అలికాయా అన్నట్లుగా వసంత ఎళీళీతువులోకి మనం అడుగు పెడతాం. పంపమిరోజు విద్యాభ్యాసం మొదలు పెడితే ఉన్నత విద్యావంతులు అవుతారని నమ్మకం కూడా చాలా మందికి ఉంది. అందుకే తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయిస్తారు చాలా మంది తల్లిదండ్రులు. మన బాసర ఆలయంలో ఈ ఉత్సవాన్ని మూడురోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. అక్కడి నుంచి వచ్చి ఎంతోమంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు తల్లిదండ్రులు. బాసర ఆలయంలో ఈ ఉత్సవాన్ని మూడురోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు.అక్కడికి వచ్చిన ఎంతో మంది పిల్లలకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు చేయిస్తారు.

## అంగన్వాడీలకు గ్రాడ్యూటి అమలు చేయాలి.

### రాష్ట్ర పతికి పంపుటకు సంతాకాల సేకరణ.

### అంగన్వాడీలకు గ్రాడ్యుటి తో పాటు 26 వేలు కనీస వేతనం ఇవ్వాలి.

### అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్.



బేతంచెర్ల ఫిబ్రవరి 1పల్లె వెలుగు సుప్రీంకోర్టు 2022 సంవత్సరం ఎల్ పి ఏ నం.3158 ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని, అదేవిధంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,ఎపి.అంగన్వాడీ వర్కర్స్ %ు% హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జిసేబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,పలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ చేసి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు పంపిస్తున్న కార్యక్రమంలో భాగంగా,శనివారం బేతంచెర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన అంగన్వాడి సెక్టర్ మీటింగ్ లో మండలం నాయకులు ఎన్ కె. నాగలక్ష్మి, ఎస్. గుల్జార్బి ఆధ్వర్యంలో అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని భారతదేశ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కు సంతకాల సేకరణ చేసి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు గత 40 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో, విధులు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించు కుంటున్నారని,ఈ పరిస్థితి పాలక ప్రభుత్వాలకు పట్టీ పట్టనట్టు వ్యవహరించడం చాలా దుర్మార్గమైనదని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని,6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లకే పంపించే విధంగా, కట్టుదిట్టమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం ను వారు కోరారు. విద్యా బుద్ధులను నేర్పించే విషయంపై ప్రత్యేక నిధులను విడుదల చేయాలని వారు కోరారు. అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,హెల్పర్లను రెగ్యులరైజ్ చేయాలని,సంతకాల సేకరణలో తెలియ చేశారు. అంతేకాకుండా పని భారాన్ని తగ్గించాలని, నాణ్యమైన సెల్లులను పంపిణీ చేసి అన్నిటికీ కలిపి ఒకే యాప్ ను ప్రవేశపెట్టాలని వారు కోరారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు అమలు చేసిన గ్రాడ్యుటిని 2022 నుండి ఇప్పటిదాకా వడ్డీతో సహా చెల్లించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రమాదేవి,లక్ష్మీదేవి,రాజేశ్వరి,మేరీ, అరుణ,రమణమ్మ,అనూష, విజయలక్ష్మి, రామ తులసి, నారాయణమ్మ, రాధమ్మ, రాధాదేవి,మల్లేశ్వరి,శివలక్ష్మి, మహాలక్ష్మి,అంజలి,కళావతి, ఆదిలక్ష్మి,సరస్వతి,మధురవాణి, బి.లక్ష్మీదేవి,సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 5న జరిగే ఫీజు పోరును విజయవంతం చేయండి.

### డాక్టర్ ధార సుధీర్.

### వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త.



నందికొట్కూరు ఫిబ్రవరి 1 పల్లె వెలుగు పేద విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఫిబ్రవరి 5న నిర్వహించే ఫీజుపోరును విజయవంతం చేయాలని వైఎస్ఆర్సీపీ నందికొట్కూరు ఇంఛార్జ్ డాక్టర్ ధార సుధీర్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు యం.సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక ఆఫీస్ నందు విద్యార్థి విభాగం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు అబ్దుల్లా ఆధ్వర్యంలో ఫీజు పోరుకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వైకాపా నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులపై కక్ష కట్టిందని ఆరోపించారు. విద్యా దీవెనకు రూ.2800 కోట్లు, వసతి దీవెనకు రూ.1100 కోట్లు మొత్తం రూ.3900 కోట్లు రాష్ట్రంలోని విద్యాసంస్థలకు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణం ఆ బకాయిలు చెల్లించాలని, లేని పక్షంలో 5వ తేదీన జరిగే ఫీజు పోరులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండ గడతామని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పేద విద్యార్థులకు ఫీజు కష్టాలు తప్ప లేదని, ప్రభుత్వం ఫీజు రీయం బర్స్ మెంట్ ఆలస్యం చేయడంతో తల్లి దండ్రులపై ఆర్థిక భారం పడిందన్నారు. విద్యార్థుల కష్టాలు తెలుసుకుని సకాలంలో ఫీజులు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జగనన్న ఫీజు పోరుకు పిలుపునిచ్చారని, ఆ పోరాటనికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్యమం లో పాల్గొనేలా చూడాలన్నారు . నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఫీజు పోరుకు నందికొట్కూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున్న విద్యార్థులు తరలిరావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు రమేష్ నాయుడు,నాగార్జున రెడ్డి,తిరుమలేశ్ రెడ్డి,జగతి రెడ్డి,కాటం వెంటకరమణ,ఉపేంద్ర రెడ్డి, అశోక్ రెడ్డి,మార్కెట్ రాజు,లడ్డు,లోకేష్ రెడ్డి పాల్గొన్నారు

# ఏఐవైఎఫ్ 22 వ రాష్ట్ర మహాసభలు గోడ పత్రాలు ఆవిష్కరణ




### రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

### పెద్దుల్లపల్లి ప్రభాకర్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు

బద్వేల్. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి రాజధాని ప్రాంతంలో చేపట్టే ఉద్యోగాలలో అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య ( ఏ ఐ వై ఎఫ్ )జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ కోరారు. శనివారం బద్వేలు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభలు కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర 22 వ మహాసభలు ఈనెల 6,7,8తేదీలలో శ్రీకాకుళం లో జరుగుతున్నాయని,రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటి భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వకపోవడంతో ప్రభుత్వం కుప్ప కూలిపోయిందని గుర్తు చేశారు . ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని అదేవిధంగా రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ చేసి అక్కడ భర్తీ చేసే అన్ని రకాల ఉద్యోగాలలో అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. లేకపోతే కేవలం రాజధాని ప్రాంతా వారికే రాజధానిలో ఉద్యోగాలు దక్కి ప్రాంతీయ అసమానతలు మరిగిపోతాయని వారు తెలిపారు రాష్ట్ర రాజధాని అయినటువంటి అమరావతిని ఫ్రీ జోన్ చేసి అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫ్రీ జోన్ చేస్తూ ఉత్తర్వులు చేయాలని వారు కోరారు ఎఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో యువత నిరుద్యోగులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మోడెమ్ నవీన్ పట్టణ నాయకులు మల్లేష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటీ లక్ష్మీ నర సింహ స్వామి ఆదాయం 3.19 లక్షల రుయాలు



బేతంచెర్ల ఫిబ్రవరి 1పల్లె వెలుగు . బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలిసి ఉన్న, ప్రముఖ వైష?వ క్షేత్రం,లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం, శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంకు భక్తులు సుదూర ప్రాంతాల నుండి తరలి వచ్చిశ్రీ స్వామి అమ్మ వార్లకు వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు. గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు తలనీలాలు వంటి మొక్కులను ఉదయాన్నే లేచి, పుణ్య స్నానాలు ఆచరించి, వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు తద్వారా శ్రీ స్వామి వారి సేవ టికెట్లు, లడ్డు ప్రసాద విక్రయాలు,రూముల బాడుగలు, అభిషేకాలు వంటి వాటి ద్వారా ఈ శనివారం 3 లక్షల 19 వేల 430 రూపాయలు ఆదాయం సమకూరిందని, ఉప కమిషనర్ శ్రీ మద్ధిలేటీ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా,దేవస్థానం సిబ్బందితగు జాగ్రత్తలు తీసుకున్నారు. మాఘ మాసం మొదలు కావడంతో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది.

# రంగాపురం లో శ్రీ శ్రీ అల్లా బకాష్ స్వామి ఉరుసుఉత్సవాలు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 1పల్లె వెలుగు** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ అల్లా బకష్ స్వామి వారి ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉరుసు సందరరేగా దర్గాను రంగు రంగుల విద్యుత్ కాంతులతో అలంకరించారు. శుక్రవారం నుండి ఉరుసు కార్యక్రమాలు మొదలయ్యాయి శనివారం ఉరుసు సందర్భంగా అనేక ప్రాంతాల నుండి రైతులు, ప్రజలు బంధు మిత్రులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ శ్రీ శ్రీ అల్లా బకాశ్ స్వామి ఉరుసు కార్యక్రమాలలో పాల్గొని వారి వారి మొక్కులు చెల్లించు కున్నారు. ఉరుసు సందర్భంగా బండలాగుడు ఎద్దుల పోటీలను, శనివారం నాడు, డోన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ హాజరై ప్రారంభించారు. కుల మతాలకతీతంగా శ్రీ అల్లాబ కాష్ స్వామికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ఉన్నం




నాగయ్య,బేతంచెర్ల మాజీ జడ్పిటీసి సభ్యురాలు పద్మావతమ్మ, భీమేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి, రామ్మూర్తి ఉరుసు నిర్వాహాక కమిటి,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### -సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల శ్రీనివాసరావు




**మర్రిపాడు. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు** :జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసుల శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మర్రిపాడు లో జాతీయ రహ దారిపై ప్రమాదాలు జరగకుండా వాహనాల వేగ నియంత్రణ కోసం భారీ గేట్లను ఏర్పాటు చేశారు. ఈ భారీ గేట్లు ఏర్పాటు చేయడం వల్ల వాహనాలు వేగం తగ్గి ప్రమాదాల నియంత్రణకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆయన కోరారు.




# ప్రతి అధికారి భాధ్యతాయుతంగా పనిచేయాలి.





### -ఏ అధికారి గైహాజరు అవ్వకూడదు.

### - ఆర్డీవో నాగ జ్యోతి

**కొత్తపల్లి: ఫిబ్రవరి 1పల్లె వెలుగు** కొలనుభారతి క్షేత్రంలో నేడు జరిగే వసంత పంచమి వేడుకలకు వచ్చే అధికారులు బాధ్యతాయుతంగా పని చేసి వేడుకలను విజయవంతం చేయాలని ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి అన్నారు.శనివారం కొలనుభారతీ క్షేత్రంలో తహసిల్దార్ ఉమారాణి దేవాదాయ, జిల్లా దేవాదాయ శాఖ ఇన్చార్జ్ అసిస్టెంట్ కమీషనర్ మోహన్ ఆధ్వర్యంలో అధికారులకు ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా పలు శాఖల అధికారులతో తమ శాఖ పరిధిలో జరిగిన పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు జరిగే వసంత పంచమి వేడుకలకు ప్రతి అధికారి బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి శాఖ అధికారులు ఉదయం ఐదు గంటలకు మునుపే తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధులకు హాజరు కావాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానునడంతో వక్తులు ఇబ్బందులు పడకుండా ప్రతి అధికారి బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రతి శాఖ పరిధిలోని అధికారులు విధులకు గైరాజరైతే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు. అందరి అధికారుల సమన్వయంతో వసంత పంచమి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**అవాంచనీయ సంఘటనలు. ట్రాఫీక్ నియంత్రణకు చర్యలు** వసంత పంచమి వేడుకలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆత్మకూరు సీఐ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు. ఎస్ఐ కేశవతో కలిసి శనివారం కొలనుభారతి క్షేత్రంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. వేడుకల్లో ఎటువంటి సమస్య తలెత్తకుండా పట్టిష్ట భద్రత చేపడతామన్నారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, ఆలయ ఈఓ రామలింగారెడ్డి, గ్రామసర్పంచు చంద్రశేఖర్ యాదవ్, ఆలయ చైర్మన్ వెంకటనాయుడు, ఆలయ సిబ్బంది. పలుశాఖల అధికారులు పాల్గొన్నారు .

# సీఎంఆర్ఎఫ్ అందజేసిన... ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

### పేదలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 1 పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును శనివారం మండల కేంద్రంలోని నక్క శేఖర్ కు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 40 వేల రూపాయల చెక్కును నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, మాంద్ర సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ వెంకటేశ్వర్ల యాదవ్, పెద్దన్న ,మాజీ గ్రామ సర్పంచ్ సుధాకర్, రఘు, సుబ్బన్న, నరసింహ, బాబు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొనడం .






# నేడే వసంత పంచమి

### -అమ్మవారి పుట్టినరోజుకు సర్వం సిద్ధం.

### -విద్యుత్ దీపకాంతుల నడుమ కొలనుభారతి దేవి ఆలయం



**కొత్తపల్లి: ఫిబ్రవరి 1 పల్లె వెలుగు** సరస్వతి దేవి అమ్మవారి పుట్టిన రోజును పురష్కరించుకొని నేడు కొలనుభారతి దేవి ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ ఈఓ రామలింగారెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటనాయుడు ఆధ్వర్యంలో ఏర్పాట్లు అన్ని పూర్తికావచ్చాయి. అమ్మవారి పుట్టిన రోజుకు ఇక అంత దేవాదాయ శాఖతో పాటు అన్ని శాఖల అధికారులు సర్వం సిద్ధం చేశారు. అమ్మవారి దర్శనార్థం భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు, అక్షరాభ్యాస స్థలం. భక్తులు సేదతీరేందుకు సేమియానాలు, వచ్చిన భక్తాదులకు భోజన సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, మహిళా భక్తులకు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులు ఏర్పాటు, మహిళలకు మరుగుదొడ్లు, రోడ్డుపై గుంతలు లేకుండా మట్టి వదులుట, విద్యుత్ సౌకర్యం అన్నింటిని ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణలో పూర్తిచేయించారు. కొలనుభారతి దేవి ఆలయం మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో రాత్రి వేల ఎంతో సుందరంగా కనువిందు చేస్తుంది. అమ్మవారి పుట్టిన రోజు కావాడంతో అమ్మవారిని దర్శించుకొనేందుకు, వారి చిన్నారులకు ఇక్కడ అక్షరాభ్యాసం చేస్తే విద్యా, బుద్ధులు ప్రాప్తిస్తాయన్న నమ్మకంతో సుమారు 20 వేల దాకా భక్తులు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలనుంచి కాకా ఇతర పొరుగు రాష్ట్రాలనుంచి వస్తారు. వారికి ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారుల ఏర్పాట్లు చేస్తున్నారు.



**50 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు**

వసంతపంచమి వేడుకల్లో వచ్చిన భక్తులకు, వాహన దారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డీఎస్పీ రామాంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ ఎం.కేశవల ఆధ్వర్యంలో 50 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్ర, అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్ఐ లు విధులు నిర్వహిస్తారు.అదేవిధంగా అన్ని శాఖల నుంచి సుమారు 200 మంది సిబ్బంది భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు మొదలు పెట్టారు.

# అతిరథ మహారథుల సమక్షంలో ప్రమాణ స్వీకారం.

### వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం.

**సిరివెళ్ల పల్లె వెలుగు** మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బసాపురం అబ్దుల్ సలాం గారిని వరుసగా రెండవసారి నంద్యాల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్ష పదవి వరించింది.

రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల భీజేంద్రా రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి గారి మద్దతు వల్ల తిరిగి జిల్లా ఉపాధ్యక్ష పదవి దక్కిందని బసాపురం అబ్దుల్ సలాం పేర్కొన్నారు పార్టీ పెద్దలు, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సి మాజీ ఎమ్మెల్యేలు పార్టీ ప్రతినిధులు ముఖ్య కార్యకర్తల సమక్షంలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా బసాపురం అబ్దుల్ సలాం మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్ష పదవిని అప్పగించి పార్టీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని కల్పించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి గంగుల కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సందరరేగా బసాపురం అబ్దుల్ సలాం గారిని పలువురు ప్రముఖులు పూలమాలలతో పట్టు శాలువలతో పూల బొకేలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్, మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్, మందాల శివారెడ్డి, మెరువ చిన్న నరసింహారెడ్డి, మేరువ నాగభూషణం రెడ్డి, కైప రఘునాథ్ రెడ్డి, చీమల రమేష్ రాయల్, దాదిరెడ్డి తిమ్మరాయుడు, ముడివేల నాగ కుమార్ రాజ్, వంకధార పెద్ద సుబ్బు సత్యనారాయణ, డి గుర్రప్ప, లక్కాకుల చంద్ర బసాపురం ఇంతియాజ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన ఎంపీటీసీలు వార్డు మెంబర్లు సర్పంచులు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అభినందనలతో ముంచెత్తారు.



# సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పాములపాడు ఫిబ్రవరి 1పల్లె వెలుగు** -పాములపాడు మండలంలోని, మద్దూరు మరియు కృషా?నగర్ గ్రామాలలో నిర్వహించిన పింఛన్ పంపిణి కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త.జయసూర్య పాల్గొని, ప్రభుత్వ అధికారులతో, సచివాలయ ఉద్యోగస్తులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందరరేగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మొట్టమొదటగా వితంతువుల, వృద్ధుల, వికలాంగుల, కల్లుగీత కార్మికుల, చేనేత కార్మికుల, వివిధ రకాల సామాజిక పెన్షన్లను పెంచి వారి కుటుంబాలను ఆదుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాంద్ర. సురేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీవో-ఎన్. చంద్రశేఖర్, మద్దూరు తిమ్మారెడ్డి, ఎర్రగూడూరు క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, భానుముక్కల బండ్లమూరి.వెంకటేశ్వర్ రావు, గోవిందు,వెంకటేష్ రెడ్డి, వేంపెంట లక్ష్మి కాంత రెడ్డి, వాడాల జనార్దన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అక్తరున్నిసా,రాము మండల నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 95% పంపిణీ



**జూపాడుబంగ్లా ఫిబ్రవరి 1 పల్లె వెలుగు** ఎన్టీఆర్ భరోసా పథకం నిరుపేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని ఎంపీడీవో డి. గోపికృష? అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన పింఛన్లను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు . ఈ సందరరేగా ఎంపీడీవో డి. గోపికృష? మాట్లాడుతూ సమాజంలో నిరాధారణకు గురిఅయిన నిరుపేదలకు భరోసా అభినందనీయం అన్నారు.ప్రతినెల వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛన్లను 95% పంపిణీ చేయడం జరిగిందన్నారు.

# శ్రీశైలంలో మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన





**శ్రీశైలం. ఫిబ్రవరి 01 .పల్లె వెలుగు :** శ్రీశైలం లో మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన ఫిబ్రవరి 19 నుండి మార్చి 1 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యాలను ద ృష్టిలో ఉంచుకుని ఈ ఉత్సవాలకు వివిధ విస్త ృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం సాయంకాలం కార్యనిర్వహణాధికారివారు ఎం. శ్రీనివాసరావు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లడ్డు ప్రసాద విక్రయ కేంద్రాలు, క్యూలైన్లు, పలు క్యూలు, పార్కింగు ప్రదేశాలు మొదలైనవాటిని పరిశీలించారు. లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాల పరిశీలన ముందుగా అన్నప్రసాదభవన ప్రాంగణంలో లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రాలను వీరు పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న 15 కేంద్రాలతో పాటు అదనంగా మరో 8 కౌంటర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీటిలో దివ్యాంగులకు మరియు వ ృద్ధులకు (60 సంవత్సరాలు పైబడినవారికి) వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రసాదాల విక్రయకేంద్రాల వద్ద తగినన్ని సూచికబోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా భక్తులు కోరినన్ని లడ్డుప్రసాదాలు ఇచ్చేందుకు అవసరమైన మేరకు ప్రసాదాలను సిద్ధంగా ఉంచాలన్నారు. లడ్డుప్రసాద తయారీలో కూడా ఎప్పటికప్పుడు పూర్తి శుచీశుభ్రతలను పాటిస్తుండాలని సంబంధికులను ఆదేశించారు. అదేవిధంగా ఏ మాత్రం కూడా నాణ్యత తగ్గకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా లడ్డుప్రసాదాల విక్రయకేంద్రప్రాంగణంలో బండపరుపు ఎటువంటి పగుళ్ళు లేకుండా తగిన మరమ్మతులు చేయాలన్నారు.





# శ్రీశైలం సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం. ఫిబ్రవరి 01 .పల్లె వెలుగు** శ్రీశైలం సాంస్క ృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా బాల త్రిపుర సుందరి కూచిపూడి న ృత్యాలయం, నెల్లూరు వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద శనివారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో వినాయక కౌత్వం, ఓం నమ:శివాయ, శివతాండవం, బిల్వాష్టకం, కాలభైరవాష్టకం, అయిగిరినందిని తదితర అష్టకాలకు, గీతాలకు రుచిత, పావని, కీర్తిప్రియ, లాలిత్య, దేవహర్షిణి, భూమిశ్రీ, చాతుర్య, గీతిక, లక్ష్మీజన్విత తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు







**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 01 . పల్లె వెలుగు** ):నంద్యాల శ్రీరామక ృష? వివేకానంద ఆడిటోరియంలో క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థినిలకు ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు .కళాశాల చైర్మన్ డాక్టర్ రామక ృషా?రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయానంద కారికినోస్ క్యాన్సర్ సెంటర్ గైకనాలజిస్ట్ డాక్టర్ గీతావాణి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్ మరియు గరాశేయ క్యాన్సర్ వంటి విషయాలను బహిర్గతం చేయడానికి మొహమాట పడితే భవిష్యత్తులో ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు క్యాన్సర్ను ప్రాథమిక దశలో గుర్తించగలితో చికిత్స ద్వారా నిరోధించగలమన్నారు ఫిబ్రవరి 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కారికినోస్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు 7000 రూపాయల విడుదల టెస్టులు 1850 రూపాయలకు పురుషులకు 1300 టెస్టులు 700 రూపాయలకు చేయడం జరుగుతుందన్నారు.కళాశాల మేనేజర్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు క్యాన్సర్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సమాజాన్ని చైతన్యవంతం చేయవలసిన అవసరం ఉందన్నారు.

## 90.43 శాతం పింఛన్ల పంపిణీ

**కొత్తపల్లి: ఫిబ్రవరి 1పల్లె వెలుగు** మండలంలో పిబ్రవరి నెల సామాజిక పింఛన్ల పంపిణీ 90.43 శాతం పూర్తి అయిందని ఎంపీడీఓ మేరి శనివారం తెలిపారు. మండలంలో 4162 మంది లబ్ధిదారులు ఉండగా శనివారం 3764 మంది లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది పింఛన్ పంపిణీ చేశారు. దీంతో 90.43 శాతం పింఛన్ పంపిణీ పూర్తిఅయిందని తెలిపారు. ఇంకా 398 మంది లబ్ధిదారులు మిగిలి ఉన్నారని వారికి కూడా త్వరగా పూర్తిచేయిస్తామని వెల్లడించారు.

## జూనియర్ ఎన్టీఆర్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..



**వెలుగోడు ఫిబ్రవరి 01 పల్లె వెలుగు :** వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే స్వగ ృహంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జూనియర్ ఎన్టీఆర్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించడంతోపాటు ఆయన చేతుల మీదుగా కేకు కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ మండల వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఎం వలి ప్రసాద్ సురేష్ పవన్ వెంకటేష్ సల్మాన్ రాజులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి,... డాక్టర్ పవన్ కుమార్,



**ఆత్మకూరు ఫిబ్రవరి 1 పల్లె వెలుగు :** క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, దీనివల్ల క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చని బైర్లుటి పి హెచ్ సి పరిధిలోని ముష్టపల్లి గ్రామంలో చంద్రన్న సంచార సేవ కార్యక్రమాన్ని నిర్వహించి క్యాన్సర్ పై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఖైని, గుట్కా, వంటి పొగాకు సంబంధిత పదార్థాలు తినడం వల్ల నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు, ప్రధానంగా మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గర్భకోశ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు, పొగాకు పదార్థాలు వాడే వారు సంబంధిత ఆరోగ్య కార్యకర్తల ద్వారా పరీక్షలు చేయించుకుని డాక్టర్ ద్వారా వ్యాధిని నిర్ధారించుకొని ముందస్తుగా గుర్తించడం ద్వారా చికిత్సలు చేయించుకొని క్యాన్సర్ ను నివారించుకోవచ్చు న్నారు, అలాగే కుష్టి వ్యాధిగ్రస్తుల సర్వేను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అహ్మద్,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరా, ప్రభావతి, భాస్కర్,ఆశా కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

**సిరివెళ్ల పల్లె వెలుగు** శిరివెళ్ల వార్డ్ మెంబర్ వైసీపీ సీనియర్ నాయకులు ముల్లా అన్వర్ బాషా కుమారుడు ముల్లా సులెమాన్, వారి అన్న ముల్లా అక్బర్ బాషా ఆళ్లగడ్డ జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లా రెడ్డి ,ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు జనసేనాని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు ఎంతగానో నచ్చినాయి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇరిగెల బ్రదర్స్ అధ్వర్యంలో జనసేన పార్టీ బలోపేతం కొరకు మేము త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్నాం అని అతి త్వరలోనే మా యొక్క 60 కుటుంబాలతో సహా జనసేన పార్టీలో చేరి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీని బలపరచడానికి క ృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు మరియు ప్రస్తుత పరిస్థితిలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇరిగెల బ్రదర్స్ నాయకత్వాన్ని బలపరచడం అనేది చారిత్రాత్మకు అవసరమని తెలిపారు. వీరి వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెసరాయి చాంద్ బాషా, పెద్ద బాలయ్య, ఆలమూరు గౌస్, ఇబ్రహీం , మాలి తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం..!







## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా సంబేపల్లిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్ల పంపిణీ అనంతరం ప్రజావేదికలో ప్రసంగం

**అన్నమయ్య జిల్లా చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1 : పల్లె వెలుగు** రాయలసీమను రతనాల సీమగా.మారుస్తామని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మార్చి.. రాష్ట్రంలో.ప్రధాన ఆదాయ వనరుగా అభివృద్ధి చేస్తాం.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా శనివారం సంబేపల్లే మండల కేంద్రమైన సంబేపల్లే గ్రామంలో.. లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్ళి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ మొన్ని పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేధిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఐటి భవనం నిర్మించేందుకు, సాఫ్ట్ వేర్ రంగానికి తాను చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రస్తుతం అమెరికా తలసరి ఆదాయం కన్నా మన తెలుగు యువత రెండు శాతం అధికంగా ఉందంటే.. ఐటి ఉద్యోగాల వల్లనే అన్నారు. ప్రస్తుతం గ్రామీణ యువతకు సైతం అత్యంత సులభతరంగా ఆదాయ వనరుగా మారిన "వర్క్ ఫ్రమ్ హెూమ్" ను కాస్తా వర్క్ "ఫ్రమ్ నైబర్ హెూమ్" విధానాన్ని అమలులోకి తీసుకోస్తమన్నారు.

ఈ కార్యక్రమంలో ముందుగా వివిధ నగరాల్లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు సంబేపల్లే మండలంలోని స్థానికుల మనోభావాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణానిని నాంది పలికిన మన రాస్త్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగానే రాష్రంలో సాఫ్ట్ వేర్ రంగానికి ఉజ్వల భవిష్యత్తు అందుతోందని రాష్ట్ర రాజధానిలో మరిన్ని ఐటి కంపెనీలు వచ్చే అవకాశాలను వున్నాయని రానున్న రోజుల్లో ఐటి నైపుణ్య శిక్షణా కార్యక్రమాల ద్వారా రాష్ట్ర యువతకు మరిన్ని ఐటి ఉద్యోగ అవకాశాలు అందుతాయని పలువురు ఐటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ ఐదేళ్లలో రాజధాని అభివృద్ది చెందుతుందనడంలో అతిశయోక్తి లేదని ఐటి యువత ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కూరగాయలు సాగుచేసే రైతులు అధికంగా వున్నారని.. అయితే ప్రతి ఏడాది పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతు కుటుంబాలు ఆర్ధికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ఖచ్చితంగా మద్దతు ధరను ప్రతి పంటకు అందిస్తామన్నారు.

ఐటి రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటు పడుతోందని, సాఫ్ట్ వేరే రంగం ద్వారా వర్క్ ఫ్రేమ్ హెూమ్ విధానంలో ఎంతో మంది గ్రామీణ యువతకి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు. రాయలసీమలో ఉద్యానపంటలకు పుట్టినిల్లుగా మారిందని, అది మన రాయలసీమ జిల్లాల ప్రధాన ఆదయవనరుగా మార్చుకోవాలన్నారు. మరోవైపు ఐటి నైపుణ్యంతో రాయలసీమ యువత రస్త్రానికి వన్నె తెస్తోందన్నారు. ఐటి, ఉద్యాన, వ్యవసాయ రంగాలను సమ్మిళితం చేసి రాయల సీమా ప్రాంతాన్ని రతనాల సీమాగా మరుస్తామన్నారు. ఇదేళ్లలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిందన్నారు. తీరి రాష్ట్రాన్ని 6 నెలల్లోనే సస్యశ్యామలం చేసుకోగలిగాం అంటే.. మీరిచ్చిన అవకాశమే అన్నారు. రాయలసీమలో ప్రధానంగా రాయచోటి నియోజకవర్గంలో ఊహించని విజయాన్ని అందించారన్నారు.

రాయలసీమలోని అన్ని ప్రాంతాలకు నీటి వనరును కల్పిస్తే.. ఇక్కడ బంగారు పంటలు పండుతాయన్నారు. ఆ దిశగా.. రాష్టంలో పెండింగా ప్రాజెక్టును పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. రాయలసీమకు నీరిచ్చిన నందమూరి తారక రామారావు రాయలసీమను రతనాల సీమాగా మార్చే దిశగా అడుగులేశారని...అదే బాటలో ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తామన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ గ్లోబల్ సిటీగా ప్రసిద్ధి గాంచిందంటే అందుకు నాంది పలికినది అప్పటి మన ప్రభుత్వమే అని ప్రపంచమే చెబుతుందన్నారు. ప్రస్తుతం రాస్త్ర రాజధాని అమరావతికి కూడా ప్రపంచ స్థాయి గుర్తింపును తీసుకు వస్తామన్నారు. మన ఇంటిమీదనే సోలార్ పవర్ ను ఉత్పత్తి చేసే దిశగా అడుగులేస్తున్నాం అన్నారు. పేదల సేవలో జిల్లా కలెక్టర్ల మొదలు.. గ్రామ కార్యదర్శుల వరకు క్షేత్ర స్థాయిలో సేవలు అందిస్తున్నారన్నారు. గుడ్ గవర్నెన్స్ లో భాగంగా.. వాట్సాప్ ద్వారా.పౌర సేవలను అందించే సరళమైన సదుపాయాన్ని కల్పించామన్నారు.ఉచిత వంట గ్యాసు, నిరంతర సోలార్ పవర్ సదుపాయాలను అందించడంతో పాటు.. పెన్షన్ల మొత్తాన్ని పెంచి 1వ తేదీనే పంపిణీ వంటి చేస్తున్నామన్నారు. అధికరంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులను ఆచరణలోకి తెచ్చామన్నారు. నా ప్రజల నమ్మకాన్ని నేను ఎప్పుడూ ఒమ్ము చేయనని చెబుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించాం.. అందుకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాం. వాటిని ఆచరించి.. ఫలితాలను అనుభవించాల్సి బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. చెప్పినట్లుగానే.. మన ప్రభుత్వం వచ్చాక విశాఖకు రైల్వే జోన్ తీసుకువచ్చిన ఘనత మనదే అన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా సంపద సృష్టించాలి, తలసరి ఆదాయాన్ని పెంపొందించాలి అన్నారు. 2047 నాటికి దేశ ఆదాయంలో 12 శాతం అధికంతో.. 58 శాతం ఆదాయ రేటును పెంచేలా ప్రణాళికలు, చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం 64 లక్షల మందికి పెన్షన్ల మొత్తాన్ని పెంచామంటే పేదవారిపై మన ప్రభుత్వానికి వున్న బాధ్యత, విశ్వాసాన్ని తెలుపుతోందన్నారు. వంటింటి మహిళలకు దేశంలో మొట్టమొదటి సారిగా దీపం పథకం ద్వారా గ్యాసు సిలిండర్ సదుపాయాన్ని, దీపం-2 పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను అందించిన ఘనత మనదే అన్నారు. దాదాపు 28 రకాల పెద ప్రజలకు ఆర్ధిక భరోసాను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుకుంటున్నామన్నారు. వర్క్ ఫ్రమ్ హెూం విధానంతో ఐటి యువత ఇంటివద్దనే వుంటూ తల్లిదండ్రులు, కుటుంబ బాద్యతలను చేపడుతున్నారన్నారు, గత అయిదేళ్లలో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో.. ఈ 6 నెలల్లో అన్నీ ఇబ్బందులను తొలగించే మార్గదర్శకాలను స ృష్టించామన్నారు. తెలివితేటలతో పనిచేస్తే.. ఏదయినా సాధ్యం అని.. అమలాపురం కంటే అనంతపురం ఆధాయాన్ని పెంచగలిగామన్నారు. రాయలసీమలో ప్రతి ఏకరాకు నీరందించి సస్యమమలం చేసేందుకు నా శాయశక్తుల కృషి చేస్తాన్నారు. రాయచోటికి శ్రీనివాసాపురం ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామన్నారు. నీరు ప్రణధారం అని గుర్తించిన రాస్త్ర ప్రభుత్వం రాయలసీమలో నీటిని స్టీరేకరించి రాష్టంలో కోనసీమ కంటే రాయలసీమ అత్యధిక ఆధాయ వనరును స ృస్తిస్తామన్నారు. చెత్త నుండి సంపదను.సృష్టించే మార్గాలను కూడా చేపత్రమన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం ఆధాయ వనరుగా మారాలని, అపుడే రాస్త్ర ప్రభుత్వం ఆర్ధిక పరిపుష్టిని సాధిస్తుందన్నారు. రాష్టనికి భారీ స్తాయిలో పెట్టుబడులు పెట్టేందుకు 20 లక్షల మందికి వుద్యోగాల కల్పనలో భాగంగా కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడలు.. ఉద్యోగాల ఖిల్లాగా వెలుగొందుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆర్టిఫికియల్ ఇంటెలిజెన్స్ లో ప్రావీణ్యంలో వువత సాధించాలని.. అందుకోసం టాటా ఇన్నోవేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఒకప్పుడు మీ వద్దకు పాలన అన్నాం. కానీ ఇపుడు మీ చేతిలో పాలన చూస్తున్నారు. రాష్ట్రంలో వాట్సాఅప్ప ద్వారా %వ%-గవర్నెన్స్ సేవలను ప్రారంభించామన్నారు. ప్రజల్లో ఆలోచనా విధానం మారాలను కోరుతున్నానన్నారు. ఐటి విధానం ఎలాంటి మార్పును తెచ్చిందో గమనించాలన్నారు. ఆర్థిక అసమానతలు తోయగించాలని.. అందుకు 15 శాతం గ్రోత్ రేట్ పెరగలన్నారు. 2047 నాటికి భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలోకి తీసుకువస్తామని తెలుపుతూ .. అందుకు అవసరమైన మేర రాష్ట్ర తలసరి ఆధాయం 58 లక్షలు పెంచాలన్నారు. అందుకు మన సమిష్టి కృషి అవసరం అన్నారు. రాయలసీమలో హార్టికల్చర్, ఆంధ్రాలో ఆక్వా కల్చర్, కోస్తాలో ఆయిల్ ఫామ్ పంటలు ఆర్ధిక లాభాలకు బాటలు వేసేలా చర్యలు చేపడుతున్నాం అన్నారు. సంపదను స్తృష్టించే మార్గాలు తెలివి తేటలతోనే వస్తాయని, ఆ తెలివి అనేది మన పిల్లల చదువులోనే వుందన్నారు. అందుకోసం మన పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వునియోగం చేసుకుని.. సంపద మార్గాలను వెతుక్కోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే రాస్త్ర ప్రభుత్వం లక్ష్యం అన్నారు. బవిష్యత్తులో జనాభా రేటును 2 శాతం పెంచేలా ప్రతి కుటుంబం జాగ్రత్త పడాలన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి... ఘన వీడ్కోలు !





**కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 1 పల్లె వెలుగు** అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ తోపాటు పలు కార్యక్రమాలను ముగించుకుని శనివారం సాయంత్రం 4.43 గంటలకు కడప విమానాశ్రయం నకు చేరుకొని తిరిగి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి సాయంత్రం 4.54 గంటలకు విమానం లో బయలుదేరి వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన వీడ్కోలు లభించింది. కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, కడప ఇంచార్జ్ ఆర్డీఓ సాయిశ్రీ, నేతలు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, అధికారులు, తదితరులు ఘన వీడ్కోలు పలికారు.













## తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో సైకిళ్ల పంపిణీ




**మహానంది ఫిబ్రవరి 01 పల్లె వెలుగు** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ పేద విద్యార్థినులకు నంద్యాల యస్బీఐ ప్రాంతీయ కార్యాలయం వారు 10 సైకిళ్ళను ఉచితంగా పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. మంచి సమాజాన్ని నిర్మించడానికి ఆడపిల్లలకు విద్య చాలా అవసరమన్నారు. ఆడ పిల్లలను ప్రోత్సహించడానికి సైకిళ్ళను పంపిణీ చేసిన యస్బీఐ బ్యాంక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.బ్యాంక్ హెచ్ ఆర్ మేనేజర్ కేశవ మాట్లాడుతూ కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీలో భాగంగా, బాలకులకు ఈ సైకిళ్ళను ఉచితంగా అందించామన్నారు.గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న,పేద బాలికలు విద్యలో మరింత రాణించటానికి ఇది ప్రోత్సాహకమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీర్ బాష, నీలం వెంకటేశ్వర్లు, సలీం, బ్యాంక్ సిబ్బంది బ్రహ్మయ్య, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం తగదు :-సిపిఐ



**నందికొట్కూరు పిబ్రవరి 1 పల్లె వెలుగు** ఎన్నికల సందర్భేలో పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తామని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని చెప్పిన హామీని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంవహించడం తగదని సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు జిల్లా నాయకులు రఘురాం మూర్తి ,ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజితమ్మ అన్నారు. శనివారం పట్టణంలోని ఇందిరా నగర్ లో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కొరకు ప్రజలచే దరఖాస్తులు చేయించారు.ఈ సందర్భేగా నాయకులు రఘురాం మూర్తి, మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఊకదంపుడు ఉపన్యాసాలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. తక్షణమే పేదలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి మూడవ తారీఖున నందికొట్కూరు పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు జరిగే ఆందోళనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి పిలుపునిచ్చారు.

## టీడీపీ కార్యకర్తలకు తెదేపా నేత పరామర్శ



**మహానంది ఫిబ్రవరి 01 పల్లె వెలుగు** మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నులక చందనం సుధాకర్, నులకచందనం యేసు కుమారుడు హర్ష వీరిద్దరూ అనారోగ్యంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.శనివారం మసీదుపురం తెదేపా నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి వారిని పరామర్శించారు.అనంతరం ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ,ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

## ఆళ్లగడ్డలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 1 పల్లె వెలుగు** పట్టణంలోని శోభమ్మ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు శనివారం జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు .ఈ సందర్భేగా ఆమె మాట్లాడుతూ ఒకటో తేదీనే కచ్చితంగా పింఛన్ పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమే అని తెలిపారు అలాగే 200 నుంచి 2000 వరకు ఇప్పుడు 4000 వరకు పింఛన్లు పెంచిన ఘనత కూడా టిడిపి దేని తెలిపారు గతంలో వైసిపి ప్రభుత్వం ప్రజలను దగా చేసిందన్నారు అలాగే వాలంటరీ వ్యవస్థ లేకుండా పెన్షన్లను 95 శాతం వరకు పంపిణీ చేస్తున్నామన్నారు సీఎం చంద్రబాబు నాయుడు విదేశాలకు వెళ్లి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు చేస్తుంటే ఓర్వలేక వైసిపి నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# కందులు కొనుగోలు చేసిన వారంలోగా రైతుల ఖాతాల్లో నగదు జమ





## రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత
## జిల్లా వ్యాప్తంగా గోకులాలు ఏర్పాటు
## ఒక్కో మండలానికి ఒక్కో డ్రోన్ కేటాయింపు
## చంద్రబాబు రైతు పక్షపాతి : మంత్రి సవిత

**అనంతపురం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1పల్లె వెలుగు** సీఎం చంద్రబాబునాయుడు నేత ృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రైతుల పక్షపాతమని, కందుల పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని, వారం రోజుల్లో నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మండలంలోని చోలేమర్రిలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవిత...ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సభనుద్దేశించి ఆమె మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,718 కోట్లను అందజేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో 2.64 లక్షల మంది లబ్ధిదారులకు రూ.115 కోట్ల వరకు అందజేస్తున్నామన్నారు. పెనుకొండలో 41 వేల మందికి పెన్షన్ దారులకు రూ.18 కోట్లు, రొద్దం మండలంలో 7,344 మంది రూ.3.17 కోట్లు, చోలేమర్రి గ్రామంలో 327మందికి రూ.14.50 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ అందజేయడంలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ సీఎం చంద్రబాబునాయుడు సాధారణ పెన్షన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ.3 వేల నుంచి 6 వేలకు, దీరికాలిక వ్యాధితో బాధపడేవారికి రూ.15 వేల వరకు పెన్షన్లు పెంచారన్నారు. ఒకటో తేదీన ఉదయం ఆరు గంటలకే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.
ఒకటో తేదీ ఆదివారం అయితే, ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తూ, లబ్ధిదారుల అండగా నిలుస్తున్నామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబు హామీలు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లు పెంచామని, గ్యాస్ సిలెండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని మంత్రి గుర్తు చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నామన్నారు. భావితరాలకు రాజధాని అమరావతిని అందిస్తున్నామని, పోలవరం పూర్తి చేస్తున్నామని తెలిపారు.

**రొద్దంలో రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం**

పల్లె పండుగ పేరుతో ప్రతి గ్రామంలోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలంలో రూ.6 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, చోలేమర్రి గ్రామంలో 25 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని మంత్రి తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు.

**గోకులాల నిర్మాణాలు** రొద్దం మండలంలో 20 గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో మరిన్ని గోకులాలు నిర్మించబోతున్నామన్నారు. ఎంతో మంది రైతులు గోకులాల నిర్మాణానికి ముందుకొస్తున్నారన్నారు. వ్యవసాయంతో పాటు అనుబంధ పరిశ్రమల అభివ ృద్ధిపైనా తమ ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించిందన్నారు. జిల్లా వ్యాప్తంగా నూతన పరిశ్రమలు తీసుకురాడానికి క ృషి చేస్తున్నామన్నారు. 'మన బిడ్డలకు మనూరులోనే ఉద్యోగాల కల్పించాలన్నదే' తన లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

**ఒక్కో మండలానికి ఒక్కో డ్రోన్ కేటాయింపు**

సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి అని, అన్నదాతలకు మేలుకలిగేలా అనేక పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. గడిచిన 5 ఏళ్లలో నాటి జగన్ ప్రభుత్వం రైతులను పూర్తి పట్టించుకోవడం మానేసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే...రైతులకు లబ్ధి కలిగేలా పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమాలను చేపట్టారన్నారు. నేరుగా రైతుల వద్దకే అధికారులు వచ్చి...ఏయే పంటలు వాడాలి...వాటికి ఏరకమైన పురుగు మందులు, యూరియా వాడాలో తెలియజేస్తున్నారన్నారు. ఇటీవలే రైతులకు ట్రాక్టర్లు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేశామన్నారు. త్వరంలో డ్రిప్ ఇరిగేషన్ కోసం పరికరాలు అందించబోతున్నామన్నారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఒక్కో మండలానికి రూ.15 లక్షల విలువైన డ్రోన్ ను కేటాయిస్తున్నామన్నారు.

**కందుల కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం** జిల్లాలో అత్యధికంగా రైతులు కందులు సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. కందుల పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని నిర?యించిందన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే సచివాలయాల ద్వారా కందులు కొనుగోలు చేపట్టామన్నారు. క్వింటాళ్లకు రూ.7,550లు చేస్తున్నామన్నారు. కందులు కొనుగోలు చేసిన వారం రోజుల్లో నేరుగా రైతుల ఖాతాల్లోనే నగదు జమచేస్తున్నామన్నారు. కందులు కొనుగోలు అవసరమైన సంచులను సైతం ప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు.

**చోలేమర్రి వాసుల రుణం తీర్చకుంటా...**గడిచిన ఎన్నికల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేయకున్నా తనకు చోలేమర్రి వాసులు అధిక మెజార్టీ అందించారని, గ్రామస్తులకు రుణపడి ఉన్నానని మంత్రి సవిత తెలిపారు. గ్రామంలో అభివ ృద్ధికి పెద్దపీట వేస్తి రుణం తీర్చుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోంది: సీఎం చంద్రబాబు



**అమరావతి: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1పల్లె వెలుగు** కేంద్ర బడ్జెట్ 2025ను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు గొప్ప పరిణామమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందన్నారు. ప్రజా అనుకూల ప్రగతిశీల బడ్జెట్‌ను ఇవాళ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారన్నారు. మహిళలు, పేదలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారన్న సీఎం రాబోయే ఐదేళ్లలో వ ృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. జాతీయ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ కీలక అడుగులు సూచిస్తోందని తెలిపారు. దేశానికి సుసంపన్నమైన భవిష్యత్తును వాగ్దానం చేస్తూ సమగ్రమైన బ్లూప్రింట్‌గా పనిచేస్తుందన్నారు. ఈ సందరరేగా కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.

# ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఏపీ వెంకటేశ్వరరావు



**అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 పల్లె వెలుగు** ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఏ.బి వెంకటేశ్వరరావులి ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఏ.బి వెంకటేశ్వరరావు నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసిందిలి లిరెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో సస్పెన్షన్ గురైన ఏ.బి వెంకటేశ్వరరావును కూటమి ప్రభుత్వం ఇటీవల సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం విధితమే.

# ఈనెల 5న ఫీజు పోరు కార్యక్రమం : మాజీ ఎమ్మెల్యే గంగుల నాని





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 1పల్లె వెలుగు** ఈ నెల 5 వ తేదీన జరగబోయే వైఎస్ఆర్సీపీ "ఫీజుపోరు" కార్యక్రమం సందరరేగా శనివారం పట్టణం లోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు భూమా కిషోర్ రెడ్డి మరియు కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్సీపీ "ఫీజుపోరు" పోస్టర్ ను ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులుగంగుల బ్రిజేంద్ర రెడ్డి, ఆవిష్కరించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినటివి ఏవి కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని అవి చేస్తాం ఇవి చేస్తామని కల్లబొల్లి మాటలతో డైవర్షన్ హామీలతో నెట్టుకొస్తున్నారు అన్నారు ప్రజలు ప్రతిదీ గమనిస్తున్నారని ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలను చేయకుంటే చంద్రబాబు నాయుడుకు తిరోగమనం అవుతుందని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని అన్నారు ముఖ్యంగా విద్యార్థులు పట్ల ప్రభుత్వం ఫీజులు తగ్గిస్తామని నాడు మాట చెప్పారు నేడు మాట తప్పారని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పిలుపుమేరకు ఫీజు పోరు కార్యక్రమము నంద్యాలలో భారీగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి సింగం వెంకటేశ్వర్ రెడ్డి పుట్టాలమ్మ మాజీ చైర్మన్ అంబటి మహేశ్వర్ రెడ్డి గంగుల రామిరెడ్డి నాగిరెడ్డిపల్లి శంకర్ రెడ్డి డాబా మనోహర్ రెడ్డి చింతకుంట రాజారెడ్డి మాదం చెన్నయ్య ,మాదం కిషోర్, వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# భీమవరంలో పలు వైన్ షాపులు తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1పల్లె వెలుగు** ప్లాస్టిక్ నిషేధం పై పలు వైన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

ఫిబ్రవరి 1 నుండి ప్లాస్టిక్ నిషేధం అమల్లో భాగంగా శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ భీమవరం పట్టణంలోని పలు వైన్ షాపులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాంబే స్వీట్స్ సెంటర్, అంబేద్కర్ సర్కిల్, కొత్త బస్టాండు, చిన్న రంగనిపాలెం, విస్సా కోడేరు వంతెన ప్రాంతాల్లోని విజయసాయి వైన్స్, వెంకటేశ్వర వైన్స్, శివ వైన్స్, స్వప్న వైన్స్, సత్య క ృష? వైన్స్, అజయ్ వైన్స్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసీ ప్లాస్టిక్ గ్లాసులను, ప్లాస్టిక్ బాటిల్స్ కలిగి ఉండడం గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి నుండి ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నదన్న విషయం మీకు తెలుసా లేదా అని గట్టిగా ప్రశ్నించారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ కలిగి ఉన్న ఈ ఆరు షాపులపై జరిమానాకు సిఫార్సు చేస్తూ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా షాపుల వద్ద తాగడానికి (లూజ్ సేల్స్) ఎందుకు మందు ఇస్తున్నారని ప్రశ్నిస్తూ, ఇటువంటి వైన్ షాపులపై కేసులు బుక్ చేయాలని ఎక్సైజ్ స్క్వాడ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. నెల రోజులుగా ప్లాస్టిక్ పై పెద్ద ఎత్తున అవగాహన కలిగిస్తున్న ఇంకా అదే దారిలో నడవడంపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఇక తరచూ తనిఖీలు ఉంటాయని ఎక్కడ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయకపోయినా, ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా అమ్మకాలు జరిపిన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు.

తనిఖీల సందరరేలో ఎక్సైజ్ శాఖ స్క్వాడ్ ఇన్స్పెక్టర్ కే.ఎస్.వి కళ్యాణ్ చక్రవర్తి, ఎస్సై రమాదేవి, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.





# ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1పల్లె వెలుగు** తిరుపతి నగరంలో నివసిస్తున్న ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. తుడా కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన సిటీ లెవెల్ టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), దీనదయాళ్ జాతీయ పట్టణ జీవనోపాధుల సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జీవనోపాధుల కల్పనకు సంబంధించిన అన్ని శాఖలు, పరిశ్రమలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘ సభ్యులతో సిటీ లైవిలిహుడ్ టాస్క్-ఫోర్సు (%జూఖీ%) కమిటీని ఏర్పాటు చేయడమైనదని అన్నారు. ఈ కమిటీ ఆధ్వరంలో రాబోయే ఐదు సంవత్సరాలకు పట్టణంలోని నిస్సహాయులు, పేదలు అందరికీ సుస్థిర జీవనోపాధులు కల్పించే అవకాశాలు, అవసరమైన సమన్వయము, అవసరమైన కార్యక్రమాలతో సిటీ లైవిలిహుడ్ యాక్షన్ ప్లాన్ రూపొందించ బడుతుందని అన్నారు. %అఙ-ఎంఎవ% భాగస్వామ్యంతో లైన్-డిపార్టుమెంటు సిబ్బందికి, %జూఖీ% కమిటీ సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. తద్వారా ఉద్యోగ అవకాశాల విస్తరణ, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, పట్టణ ప్రాంతాల్లో జీవనోపాధి అవకాశాలను పెంపొందించేందుకు వీలుంటుందని అన్నారు. ఈ విధంగా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రతి మునిసిపల్ అధికారులు, స్వఛరేద సంస్థలు, యువత, మహిళా సంఘాలు అందరూ సహకరించాలని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పట్టణ పేదరికాన్ని తగ్గించేందుకు పెద్దఎత్తున ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇది నగరాల్లో స్థిరమైన అభివ ృద్ధికి మార్గం వేస్తుందని, మెరుగైన జీవనోపాధిని అందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర, %చీఙ-మీవీజు% నుండి రాజేంద్ర ప్రసాద్, సి.ఎం.ఎం. యస్.క ృష?వేణి, యస్.సోమ కుమార్, కమిటిమెంబెర్స్ లేబర్ ఆఫీసర్, జి.యం.ఇండస్ట్రీస్, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, మార్కెటింగ్ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com